
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 335 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం మార్చి 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు



**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని,

వివరాలు 2లో

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):**తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూని యర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవం త్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు

వివరాలు 2లో

# గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించాలి
- పటుల ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎలాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునే విధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు

వివరాలు 2లో



# గవర్నర్ ప్రసంగంలో పస లేదు

**- బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):**గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు

వివరాలు 2లో

# తెలంగాణలో మండే కాలం

- ఎండల తీవ్రత పెరుగుతోంది
- వాతావరణశాఖ హెచ్చరిక



**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించ నున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా

వివరాలు 2లో

# డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి



**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినె ట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభ జనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం' అని లేఖలో పేర్కొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

## తెలంగాణలో మండే కాలం

(మొదటి పేజీ తరువాయి)

బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

## 27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- 19న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- బిఎసి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):**19న తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. 14న హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ ఉండనుంది.

## శ్రీచైతన్యలో మూడోరోజూ దాడులు

**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):**శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం. అధిక మొత్తంలో ఆదాయపు పన్ను ఎగవేశారని, ఆ నిధులను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని అనుమానంతో అధికారులు జాగ్రత్తగా అన్ని లావాదేవీలను పరిశీలిస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

**- ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్బీనగర్‌లో కేసులు ఉన్నాయి' అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నా మన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రెచర్ స్ట్రెచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రెచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రెచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాం గం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతు న్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందే మోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు.



మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్.మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 13 మార్చి 2025









## అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం ప్రసంగించిన గవర్నర్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశంలో ఉభయ సభల సభ్యులను ఉద్యేశించి ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ శాసనసభకు విచ్చేసిన గవర్నర్ కి సాదరంగా స్వాగతం పలికిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు.



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అసెంబ్లీలో కలిసి తన తమ్ముడు కుమారుడు వివాహానికి హాజరుకావాలంటు ఆహ్వాన పెళ్లిపత్రిక ఇచ్చిన పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## వీరభద్ర స్వామి ఆలయ నవాహ్నిక బ్రహ్మోత్సవాలు





ఈ రోజు వీరభద్ర స్వామి ఆలయ నవాహ్నిక బ్రహ్మోత్సవాలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన పాలక మండలి ఆధ్వర్యంలోబ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది అనంతరం పాలక మండలి సభ్యులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సలహాలు సూచనలను తీసుకొని బ్రహ్మోత్సవాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆలయ పర్యవేక్షకులు సోమయ్య ఆలయ కమిటీ డైరెక్టర్లు యాదగిరి గౌడ్ వీరస్వామి పోతురాజు ఆశ శ్రీనివాస్ గౌడ్ బజరంగ్ సింగ్ రాజు కృష్ణ కోటేశ్వర్ గౌడ్ భాస్కర్ గౌడ్ అశోక్ గౌడ్ సురభి నాగేందర్ గౌడ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నబోయిన వేణు శంకర్ యాదవ్ లక్ష్మీనారాయణ గణేష్ మోహన్ రమేష్ ఆంజనేయులు ఆలయ పూజారులు తదితరులు ఉన్నారు



## ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని పాఠశాల పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్. ఈ నెల 6వ తేది నుండి 22వ తేది వరకు జరగనున్న ఇంటర్ మీడియట్ పరీక్షల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 125 బి.యన్.యస్.యస్, (144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడ్డానికి వీలులేదు అని, 100 మీటర్ల దూరం వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్స్ ఓపెన్ చేయకూడదని అన్నారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించరాదని సిబ్బందికి సూచించారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలో మౌలిక సౌకర్యాల కల్పనకు కెరియర్ టెక్నాలజీ సంస్థ కృషి హర్షనీయం: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ వారియర్స్ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు ప్రైవేటు సంస్థలు భాగస్వాములు కావడం ఆశించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ సంస్థ సిబ్బంది పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలు వివిధ మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాసంస్థల రూపురేఖలు మారుతాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రైవేట్ సంస్థల యాజమాన్యం సిబ్బంది కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రైవేట్ సంస్థల తోడ్పాటు అందించడం వల్ల నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. పాఠశాలలో నూతనంగా ఎర్పించిన టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ట్యాంకును తాగునీటి కుళాయిలను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రూ 50 లక్షల తో క్లాస్ రూమ్స్ రెన్నోవేషన్ స్పోర్ట్స్ ఐటమ్స్, సైన్స్ మెటీరియల్స్, మౌలిక సదుపాయాల ను కెరియర్ వారియర్ సభ్యులు చేపట్టినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు సంస్థ యజమాన్యం సిబ్బంది చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కెరియర్ టెక్నాలజీ సంస్థ నిర్మాణ అధినేత నందా లక్కిరాజు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధి అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే: మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధి ఆ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి అందించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం వైసిపి 15 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనపర్తి ఎర్రకాలు వంతెన పక్కన గల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సత్తి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా ప్రజల మద్దతుతో పార్టీ జెండా రెపరెపలాడడం ఖాయమని అన్నారు.తదనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని స్వీట్లు పంచి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరిపారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి, సర్పంచ్ వారా కుమారి (అనపర్తి), నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు కొండేటి భీమేష్, నియోజకవర్గ లీగల్ విభాగ అధ్యక్షులు వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తిబాబు, అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీ, పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు వల్లభ శెట్టి రామ సతీష్, మల్లిడి పులి వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ దాసు, రవి, సూర్యనారాయణ,వీరయ్య కాపు, మల్లిడి సునీల్ రెడ్డి, దుర్గారెడ్డి, చిన్న వెంకటరెడ్డి, చింతా రామారావు, సోమరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతు... కన్నీటి గాతా...

- అన్నం పెట్టే రైతుకే సున్నమా..!
- నకిలీ విత్తనాల కంపెనీలపై చర్యలు తీసుకోండి ముఖ్యమంత్రి సార్...!
- కొమ్ము శ్రీనివాస్ యాదవ్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వం నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీలపై ఉక్కు పాదం మోపుతామని వేదికల పైన పదేపదే చెప్పడమే తప్ప ఎక్కడ వారిపైన ప్రతాపం చూపించిన దాఖలాలు కనిపించడం లేదు.. ఎంతటి వారి అయిన నకిలీ విత్తనాలు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆ కంపెనీలలో శాశ్వతంగా మూసివేస్తామని చెబుతున్నప్పటికీ ప్రభుత్వానికి అధికారులకు సవాల్ విసురుతూ ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ నకిలీ విత్తనాల కంపెనీలు ఏవేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేవు ప్రకటనలకే పరిమితమా అంటూ రైతులు మండిపడుతున్నారు అన్నం పెట్టే రైతుకి సున్నం పెట్టి విధంగా నకిలీ విత్తనాల తయారీ యజమానులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. రైతు రాత్రి పగళ్ళు కష్టపడి పండిస్తేనే బుక్కెడు అన్నం తినగలుగుతున్నాం అలాంటి రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాల తయారీదారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు కన్నీరు మ్యూనిరు తో మొరపెట్టుకుంటున్నారు.ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర విడాలని నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని గోనుగుప్పుల గ్రామంలో రైతులను నిండా ముంచిన నకిలీ విత్తనాల వ్యాపారులు వరి ఇత్నపు వడ్ల సంచి ఒక్క సంచికి 600 రూపాయలు అమ్మ వలసిన చోట దానిని రెట్టింపు చేసి 950 రూపాయలకు శ్రీరామ సీడ్స్ మరియు కావేరి సీడ్స్ పేరుతో నకిలీ విత్తనాల దందా వెలుగులోకి వచ్చింది. గోనుగోప్పుల గ్రామంలోని ఇద్దరు పార్టిలైజర్స్ యజమానులు చేసిన నిర్వాహకం దాదాపు వందల మంది రైతులు వీరిని నమ్మి నారు పోసి పొలం వేసి నాలుగు నెలలు కావస్తున్న పంట చేతికి రాకపోవడంతో అప్పుడు రైతులు ఇవి నకిలీ విత్తనాలని వేరే వారి పొలాలు కోతకు వస్తున్నాయి గాని వీరు వేసినటువంటి పంట పొలాలు ఇంకా ఈనకుండా పచ్చగానే ఉన్నాయి. వేరే సీడ్ పెట్టిన వారికి పంట చేతికొచ్చింది. శ్రీరామ్ మరియు కావేరి సీడ్స్ పేరుతో రైతులను నిండా ముంచారని గ్రామంలోని ఈ రెండు పార్టిలైజర్స్ ల యజమానులపై చర్యలు తీసుకోవాలని వారిని చరవాణిలో సంప్రదించగా ఎటువంటి స్పందన కూడా లేదని రైతులు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర విడి ఫర్టిలైజర్ల యజమానులపై కేసులు పెట్టి విటిపై చర్య తీసుకుని రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని మా రైతులను ఆదుకోవాలని గోనుగోప్పుల గ్రామంలోని రైతులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయండి

- ఎమ్మెల్యే జిఎంఆర్‌కి వినతిపత్రాన్ని అందజేసిన గుమ్మడిదల నాయకులు



**గుమ్మడిదల:** డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని కోరుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ కు గుమ్మడిదల మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేయనున్న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డంపింగ్ యార్డును తక్షణమే నిలపివేయాలని కోరుతూ సోమవారం గుమ్మడిదల మండల నాయకులు స్థానిక శాసనసభ్యులు గుడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అడవి ప్రాంతం పచ్చటి వాతావరణంతో కూడిన గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం కారణంగా పూర్తిగా కలుషితంగా మారుతుందని అన్నారు. తద్వారా రైతులు నష్టపోవడమే కాక మండల ప్రజలు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. రైతులను మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా తక్షణమే పనులను నిలిపివేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పాలకవర్గం స్పందించి డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నం శెట్టి సూర్యనారాయణ, నల్తూరి యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పునః విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే దంపతులు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి పాత ఊరిలో గల కమ్మొరి శ్రీ సీతారామ మందిరం ఆలయ పునః విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం పునః విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా ఆలయ కమిటీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వల్లూరి భార్గవ రామారావు, వల్లూరి గంగాధర్,చాట్రాది రామస్వామి, కొవ్వూరి కృష్ణమూర్తి, డాక్టర్ శ్రీనివాస్, వైసిపి నేతలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కంది మండలం చేర్యాల లో ఇందిరమ్మ ఇండ్లకు పురోగతిని పరిశీలించిన కలెక్టర్.మోడల్ ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన కలెక్టర్. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కంది మండలం చేర్యాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కంది మండలం లో పైలెట్ ప్రాజెక్టుగా చేర్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారుల నిఘా ఉంచి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 65 ఇళ్ళు మంజూరు చేయగా 12 ఇళ్ళు బెస్మిట్స్ స్థాయిలో ఉన్నట్లు ప్రస్తుతం మూడు ఇండ్లు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారుల బృందం వీటిని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ తనిఖీ చేసి పనుల నాణ్యత, నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మోడల్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు. కంది మండలం కేంద్రం లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌజ్ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం పరిశీలించారు. మోడల్ హౌస్ నిర్మాణం పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. మిగతా ఇండ్ల నిర్మాణం పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో పతకం అమలు మరింత వేగంతో అవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలు ఇది నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు వీటి ప్రయోజనాలను సమర్ధవంతంగావినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టులో నీటిపారుదల వసతి మౌలిక వసతులు కల్పనతో పాటు ఇంటి పరిసరాలు మంచినీటి సరఫరా మురుగునీటి పాడుదల వ్యవస్థ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇండ్ల పథకంపై అవగాహన కల్పించి వారి ఇండ్ల నిర్మాణం మెరుగుపరిచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారులు ఇండ్ల నిర్మాణం నాణ్యత పై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పిడి హౌసింగ్ చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేటి బాల బాలికలే రేపటి పౌరులు..






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రతి విద్యార్థి కి చిన్నతనం నుండే సొంతంగా ఆలోచించి అదే ఆలోచని ముందుకు వెళ్లే విధంగా తీర్చిదిద్దాలని నారాయణ హై స్కూల్ పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు.స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ అనే నూతన వరవడికి శ్రీకారం చుడుతూ తమ పాఠశాల విద్యార్థులకు ఏ ఏ రంగాలలో వారికి ఆసక్తి ఉంది అనే విషయాన్ని కనుగొని అదే రంగానికి సంబంధించి విద్యార్థులను ముందుకు ప్రోత్సహించే విధంగా పాఠశాల యాజమాన్యం సదస్సు నిర్వహించి అందులో విద్యార్థుల తల్లిదండ్రులను సైతం భాగస్వాములను చేయడంతో పిల్లలు ఇలా చదువుతున్నారని తెలుసుకోవడానికి తల్లిదండ్రులకు ఈ ప్రోగ్రాం వల్ల ఎంతో తెలుస్తుందనీ అనడంలో సందేహమేమీ లేదు అన్నారు. ఇలాంటి ప్రోగ్రాంలో నారాయణ స్కూల్ ఇంకా ఎన్నో జరపాలని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు సైతం ఈ విధంగా ఏర్పాటు చేయడంలో తల్లిదండ్రులు మరియు పిల్లలు ఎంత సంతోషించారు. ముఖ్య అతిథిగా కెపిహెచ్బి జోన్ ఏజీఎం విజయంతి ఈ కిడ్స్ ఆర్ అండ్ డి అబేధా కోఆర్డినేషన్ సోనియా ప్రిన్సిపల్ వసుప్రద వైస్ ప్రిన్సిపల్ సుజాత తదితర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీలోని విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ ఆరో ఫేస్ లో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి వార్ల దేవాలయంలో బుధవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దక్షిణామూర్తి వార్ల దివ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అఖిల భారత హనుమద్దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ సమక్షంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన హోమం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొ నీ స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు . అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ అప్పారావు, శివ చౌదరి, నలినికాంత్, రమణ, రజిత ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# జోగిపేట పోలీసు స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణను, స్టేషన్ రికార్డుల పరిశీలన.. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదల నివారణకు, ప్రజలలో అవగాన కార్యక్రమాలు నిర్వహించాలి..పోలీసు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి.సంగారెడ్డి జిల్లా ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అనంతరం ఈ రోజు తేది: 12.03.2025 నాడు జోగిపేట పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను, తనిఖీ చేస్తూ, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగళం అని, అందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్టేషన్ రికార్డును పరిశీలిస్తూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. యు.ఐ కేసులు పరిమిత లిమిట్ లో ఉండేలా చూడాలన్నారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను, వాహనాలను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ, కేడి, సస్పెక్ట్ లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డులలో అప్డేట్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల గురించి జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యస్.హెచ్.ఓ కు పలు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్దతతో ఉండాలని, కేటాయించిన విధులను పూర్తి బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, రోజు వ్యాయామం చేస్తూ ఫిట్నెస్ కాపాడుకోవాలని అన్నారు. డ్యూటి పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారుల ద్వారా నాదృష్టికి తీసుకురాలవని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ఈ విజిటింగ్ నందు ఎసపిఒ గారి వెంబడి ఎస్బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జోగిపేట యస్.హెచ్.ఓ పాండు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ రేణుక చార్యుల జయంతోత్సవ కార్యక్రమం









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఆది జగద్గురు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఆచార్యుల జయంతి వేడుకలు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ధనంజ య ప్రధాన కార్యదర్శి పట్లొల్ల మల్లిఖార్జున్ పాటిల్ కోశాధికారి గౌవురాజుఉప కోశాధికారి శివకుమార్ ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి సంగి శెట్టి అశోక్ బాబు ముఖ్య సలహాదారులు ఎన్ శివకుమార్ అడ్వకేట్ మల్లేషం ప్రభులింగం సలహాదారులు చంద్రశేఖరు శెట్టి మల్లికార్జున్ కార్యదర్శి అమరనాథ్ గౌలిఈశ్వర్ జగదీశ్వర్ %వఇ% కౌన్సిలర్ రామప్ప అశోక్ బాబు సదాశివుడు పరమేశ్వర్ స్వామి మహిళా ప్రధాన కార్యదర్శి వినిత ఉప అధ్యక్షురాలు వీరమణి తది తరులు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణ రాజ్ పుత్ పుట్టినరోజు వేడుకలు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు.కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ లోని విజయ దుర్గ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలను వారి మిత్రబృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జయంతి హాస్పిటల్ చైర్మన్ డా. శరత్ చంద్ర సౌజన్యంతో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, ఉన్నత పదువులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నరసింహ యాదవ్, మేకల మైకేల్, సంజీవరావు, అరుణ్ గౌడ్, గూడెపు నాగరాజు, కలికోట బాలరాజ్, శేఖర్ గజానంద్, శ్రవణ్, అంజి రెడ్డి, పవన్, జిబిన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, రామేశ్వరి, స్వరూప గౌడ్, బండి సుధ, డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశంకు హాజరైన ఐలాపూర్ మాణిక్ యాదవ్

**పటాన్చెరు:** పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి గారి నూతన గృహప్రవేశంకు హాజరైన ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గారు భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ సపనదేవ్ శంకర్ యాదవ్ గారు ప్రకాష్ యాదవ్ గారు గోవర్ధన్ రెడ్డి గారు జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు రాజేష్ గారు ప్రభాకర్ గారు ప్రభాకర్ రెడ్డి గారు కాటా రాజేష్ గౌడ్ గారు గోపాల్ గారు భీమ్ రావు గారు నిఖిల్ గారు బాలు యాదవ్ గారు మహేష్ గారు ఇతరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలోని వివాహా వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఉదయం... తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ యూనియన్ ప్రసిడెంట్ గొర్రిల్ల ప్రభాకర్ కూతురు వివాహా వేడుక సందర్భంగా సదాశివపేట వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులను కలసి వధువును ఆశీర్వదించారు...బొల్లారంలో కోలన్ బాల్ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు...అనంతరం ...సంగారెడ్డి పట్టణంలోని జెఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు (చింటు) ధన్ రాజ్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఆశీర్వదించారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్నా ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 12:** నారాయణఖేడ్ నియోజికవర్గంనారాయణాఖేడ్ మండల్ జుజల్ పూర్ గ్రామానికి చెందిన జగతి సంగన్న గారి కూతురి వివాహ వేడుక నారాయణాఖేడ్ మున్సిపల్ లోని హెచ్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు .వారితో పాటు శ్రీకాంత్, మజహర్, తదితరులు ఉన్నారు

# రామచంద్రపురంలో గ్రామంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

**బచ్చన్నపేట, మార్చి 12 :** బచ్చన్నపేట మండలం రామచంద్రపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినో త్సవం జరుపుకున్నారు. అందులో భాగంగా డిఈఓగ సనాది మనచర ణ్.ఎంఈఓగా మహమ్మద్ ఆసిన్. హెచ్ఎంగా మేకల దుర్గా వర్షిని. ఉపా ధ్యాయలుగా కే వర్షిని. బి చరణ్ రోషి, డి ప్రవస్తి.కె వరుణ్ తేజ్. రోషన్. ఎన్ హర్షవర్ధన్.పాఠశాల అటెండర్ ఆంజనేయులు. డివో అసిస్టెంట్గా కే హర్షవర్ధన్.ఎంఈఓ అసిస్టెంట్గా యుగంధర్ పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన బచ్చన్నపేట ఎంఈఓ ఇర్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ చదువుకునే వయసులోనే విద్యార్థిని విద్యార్థులు మంచి అలవా టు నేర్చుకోవాలని అన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం బాలకిషన్ రావు. సిఆర్పి కరుణాకర్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సద్గుణ చారి. కే ఐలయ్య గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 13 మార్చి 2025



## ఈ.ఏం.ఆర్.ఐ హెచ్.ఈ.ఆర్.ఎఫ్ సంస్థ నందు ఉద్యోగ నియామకం ......



**అన్నపురెడ్డిపల్లి మార్చి 12 (తెలుగు వెలుగు ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలోని ఉచిత పార్థివ వాహన సేవలలో అటెండర్ గా పని చేయటానికి అభ్యర్థుల నుంచి నేరుగా దరఖాస్తులను కోరుతున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అధికారి భూమా నాగేందర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు: 7వ తరగతి పాస్/ఫెయిల్అనుభవం: ఏ అనుభవం అవసరం లేదు ఉద్యోగం హెూదా: అంబులెన్స్ అటెండర్ఇంటర్వ్యూ నిర్వహించు ప్రదేశం108 కార్యాలయం, ఏరియా ఆసుపత్రి,భద్రాచలంతేదీ: మార్చ్ 14.సమయం: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు.ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, 7వ తరగతి పాస్/ఫెయిల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ 2 ఫోటోలు, బ్యాంక్ పాస్ పుస్తకం తీసుకొని ఇంటర్వ్యూ నిర్వహించు ప్రదేశానికి రావలసిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయ కర్త ప్రణయ్ గారి ఫోన్ నెంబర్ 9121003246 కు సంప్రదించగలరు.

## నీరాకేఫ్ ను తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు బదిలీ: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరా కేఫ్, దాని ఆస్తులను తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు కి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో దీనికి సంబంధించిన ఒప్పంద పత్రంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతకాలు చేశారు. ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది. నీరా కేఫ్‌ను టాడీటాపర్ ఫెడరేషన్ కు అప్పగించ డంతో గౌడ సంఘాలు మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఈ ప్రక్రియ పూర్తి కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత

### - ఒకరు అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు



**రామగుండం పోలీస్ కమిషనరేట్ 12:** రామగుం డం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద, మంథని నుండి గోదావరిఖని మీదుగా మహారాష్ట్ర కి వెళ్తున్న డీసీఎం వ్యాన్ (TS-02-UA 1517) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి దేశెట్టి మారుతి ని అదుపులోకి తీసుకుని, డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న సుమారు 79.50 క్వింటాళ్ల బియ్యం విలువ 3,08,100/- రూ" స్వాధీనం చేసుకోవడం జరిగింది. రాచర్ల రమేష్, ఓదెల మహేం దర్ పరారీలో ఉన్నారు. స్వాదినపరుచుకున్న 79.50 పిడిఎస్ రైస్, డీసీఎం వ్యాన్, నిందితున్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది.

## విధి నిర్వహణలో మానవత్వాన్ని మరచిపోని డీసీపీ ఏ. భాస్కర్...

**మంచిర్యాల: మార్చి 12:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న సమయంలో వేంపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ప్రమాదం చేసి వెళ్లగా సదరు మహిళా రోడ్డు పై పడి ఉండడం గమనించి వాహనం ఆపి వెంటనే డీసీపీ మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు స్వయంగా దగ్గర ఉండి ఆటో లో పంపించండం జరిగింది. డీసీపీ స్పందించిన తీరును వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఐ గాట్ కర్మ యోగి కోర్సు అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది పూర్తిచేయాలి: జెసి చిన్న రాముడు



ఆధునికతకు అణుగుణంగా, ప్రజల అవసరాలకు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న క్రమంలో సమర్థవంతంగా సేవలందించాలన్నా, భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యాసం అవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్లైన్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి,మార్చి 20 వ తేదీలోగా ఆయా కోర్సులు పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరం నుంచి తూర్పు గోదావరి జిల్లా అధికారులు, డిడివో లతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్డీపీఎస్) సీనియర్ సలహాదారు ఎం. వెంకటేశ్వరస్వామితో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. వెబ్ నార్ లో న్యూ ఢిల్లీ నుంచి కలెక్టర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ ఐ గాట్ కర్మ యోగి కోర్సు జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని కోర్సులను పూర్తిచేయాలన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాడ్జెట్స్, రివార్డులు, సర్టిఫికేట్లతో పాటు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు వివరించారు. సీనియర్ సలహాదారు ఎమ్. వెంకటేశ్వరస్వామి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మయోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సుల వివరాల పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రక్రియ ను వివరించారు. ఈ మూడు కోర్సులను 90 నిమిషాల వ్యవధిలో చాలా తేలిగ్గా పూర్తిచేయడం ద్వారా కర్మ పాయింట్లు సాధించవచ్చని తెలిపారు. మొత్తం ఈ పోర్టల్ లో 1800 కోర్సులు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్. అప్పలకొండ, వెబ్ నార్ ద్వారా జిల్లా అధికారులు, డిడివో లు పాల్గొన్నారు.,

## దక్షిణాదికి ప్రత్యేక బడ్జెట్ పెట్టాలి..

### ● విసికె రౌండ్ టేబుల్ పలువురు వక్తలు డిమాండ్...



**హైదరాబాద్:** పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ (విసికె) అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ అన్నారు. అందుకు దక్షిణాదికి ప్రత్యేక బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దక్షిణాది పార్లమెంట్లు సీట్లు పెంపు.. దక్షిణాది హక్కు... అనే అంశంపై విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విసికె రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల విసీకే పార్టీ ఇన్చార్జి బాల సింగం, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహారావు, ఎం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రవి, బి ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు నల్ల సూర్యప్రకాష్, జిలకర శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. బిజెపి, ఆర్ ఎస్ ఎస్ హిందీ, హిందూ, హిందూస్థాన్ అనే నినాదాన్ని అమలు చేస్తూందని విమర్శించారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాదికి పార్లమెంటు స్థానాల పెంపు వల్ల తీరని నష్టం జరుగుతుందని అందుకు హైదరాబాదును దేశ రెండో రాజధాని చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ ను నాలుగు రాష్ట్రాలుగా విభజించాలని కోరారు. ఆయన డిమాండ్ చేశారు. 1971 జనాభా ప్రకారమే యధాస్థితిని కొనసాగించాలని జమిలీ ఎన్నికల పేరుతో పార్లమెంటు సీట్లను ఉత్తరాదిలో పెంచుకోవాలని చూస్తుందని విమర్శించారు దక్షిణాది ఉనికికి ముప్పు పొంచి వుందని దక్షిణాది వ్యతిరేక పార్టీలను తిరస్కరించాలని పిలుపు నిచ్చారు. తెలంగాణలో ఉత్తరాది దురాక్రమణ మొదలైందని, గద్దర్ దక్షిణాదికి ఉత్తరాదికి మధ్య సాంస్కృతిక తేడాలు వున్నాయని అనేక సభలలో చెప్పాడని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జన సమితి పార్టీ నాయకులు సలీం, స్కై బాబా, ప్రొఫెసర్ సుదర్శన్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, సూర్యం, మచ్చ దేవేందర్,చెరిపెల్లి ఆనంద్, నల్లా రమేశ్, కొయ్యడ కిరణ్, మంచింటి అంజయ్య, రాజేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జీ1లో ఘనంగా 58వ క్రీడా వార్శిక వేడుకలు

### ● విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన జిఎం

**గోదావరిఖని:మార్చి12:** వర్క్ పీపుల్ స్పోర్ట్స్%డ% గేమ్స్ అసోసియేషన్ రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో 58వ క్రీడా వార్శికోత్సవాలను బుధవారం గోదావరిఖని సి.ఇ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై వివిధ గనులు, డిపార్ట్ మెంట్లలో పనిచేయుచున్న ఉద్యోగులు, మహిళ ఉద్యోగినులకు, క్రీడా పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. 2024-25 ఛాంపియన్ షిఫ్ సాధించిన జిడికె 11 ఇంక్లైన్ గని బదిలీ వర్కర్, మహిళా ఛాంపియన్ షిఫ్ సాధించిన స్వప్న 1 ఇంక్లైన్ ఉద్యోగి, తిరుపతి రెడ్డి, ఆపరేటర్ ఓసిపి 5 కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లడుతూ, ఉద్యోగుల మానసికోల్లసానికి, ఆత్మ స్థైర్యం పెంపొందించుటకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ క్రీడా పోటీలు మానసిక పరివర్తనకు ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా డబ్లూపిఎస్ %డ% జిఏ అధ్వర్యంలో క్రీడాకారులు జిఎం కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు, అధికారులు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు జన్మదిన వేడుకలు





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 12:** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తిమ్మాపూర్ చెందిన చెందిన ఆకాష్ రావు యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు గారి జన్మదిన వేడుక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేపిచ్చి శాలువాతో సన్మానించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆకాష్ నీ ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అంజిరెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ .బి రాజు .జైరాజ్. అర్జున్.కృష్ణ. మారుతీ రెడ్డి. సంగుపటేల్.లోకేష్ రెడ్డి. శ్రీకాంత్.వీర రెడ్డి. పవన్ .నరేష్. అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటీకరణకు ఆద్యం పోస్తున్న గుర్తింపు సంఘం

### బొగ్గుగనుల వేలంలో సింగరేణి పాల్గొనడాన్ని వ్యతిరేకిస్తున్నాం: మిర్యాల రాజిరెడ్డి




**గోదావరిఖని: మార్చి12:** సింగరేణి ప్రైవేటీకరణ నిర్ణయంతో సింగరేణి భవిష్యత్తు...అస్తిత్వాన్ని కోల్పోతు ందని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ, సింగరేణిలో కోయగూడెం, సత్తుపల్లి పోరాట ఫలితంగా అన్ని యూనియన్లు కలిసి ఎదిరించిన సందర్భంలో ఆక్షన్ లో ఆ రెండు గనులు దక్కించుకున్నారని అన్నారు. వారు భయంతో అక్కడ అడుగు పెట్టట్లేదు బొగ్గు కూడా తీయట్లేదన్నారు. బొగ్గు బ్లాక్ ల వేలంలో పాల్గొనడం అంటే వాళ్లకు అనుమతి ఇచ్చినట్టుగానే పరిగణించాల్సిన వస్తుందన్నారు. ప్రైవేట్ వారికి, ప్రైవేటీకరణకు స్వేచ్ఛగా బొగ్గు తీసుకునే అవకాశాన్ని మనమే కల్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకమని గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి, ఐన్టియుసి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు అనుమతి ఇవ్వండని ఆహ్వానించడమే అవుతుందన్నారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక చర్యలను కార్మికులను సంస్థను ఇబ్బందిలోకి నెట్టివేసే చర్యలుగా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం భావిస్తోందన్నారు. వెంటనే విషయాన్ని మీరు ఉపసంహరించుకోవాలి అలాగే సింగరేణి సంస్థ కూడా సింగరేణి భవిష్యత్తును ఉనికిని అస్తిత్వాన్ని కార్మికులని కాపాడాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను కార్మికుల సమక్షంలో ఎండగడతామన్నారు. ఏఐటియుసి ఐఎన్టీయూసి తో పాటుగా అన్ని సంఘాలు టిబిజికెఎస్ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సంస్థ ప్రైవేటీకరణను వ్యతిరేకించి బొగ్గు బ్లాక్ ల వేలంలో సంస్థ పాల్గొనకూడదని అందుకు కార్మికులను చైతన్యపరిచి అడ్డుకుంటామని హెచ్చరించారు. అన్ని సంఘాలు వ్యతిరేకిస్తుంటే గెలిచిన రెండు సంఘాలు మాత్రమే బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలని ఆహ్వానించడం అంటే ఇది రెండు నాలుకల ధోరణి కాదా? వీరి వైఖరిని కార్మిక వర్గం గ్రహించాలలని ఈ చర్యను ఉపసంహరించుకోకపోతే కార్మికుల వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు నూనె కొమరయ్య, ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, పింగిలి సంపత్ రెడ్డి, చెల్పూరి సతీష్, చల్లా రవీందర్ రెడ్డి, చిలకలపల్లి శ్రీనివాస్, కొంద్ర అంజయ్య, వాసర్ల జోసెఫ్ జనగాం మల్లేష్, బొగ్గుల సాయి, అప్సర్ పాషా, పులిపాక శంకర్, ఉప్పులేటి తిరుపతి, మీసరాజు భాస్కర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం...

### ● రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉట్కూరి రాములు



**ఎల్కతుర్తి :** వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని, ప్రధానమంత్రి మోడీ తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు అన్నారు. ఎల్కతుర్తి మండలంలో బుధవారం రాష్ట్ర రైతు సంఘం మండల సమావేశం తండ మొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేసి రైతన్నను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ధరణి పోర్టల్ వలన రైతులు ఇబ్బందులు పడ్డారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పటికీ ఆ సమస్యను పరిష్కరించలేదని వెంటనే అర్హులైన వారికి పాస్ పుస్తకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షునిగా పొన్నగంటి అశోకరావు, ప్రధాన కార్యదర్శిగా గొట్టేముక్కుల మనోహర్రావు, కోశాధికారిగా కుక్కల చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా కర్రే రాజు, మల్లయ్య, పానుగంటి రాజిరెడ్డి తోపాటు పదిమందిని ఎన్నుకున్నారు.

# నగరములోని బ్లడ్ బ్యాంకులు ఆకస్మిక తనిఖీ

- 30% రక్తం ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ఇవ్వాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు



**కడప టౌన్ మార్చి 12:-** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మరియు జిల్లా లెప్రసి, ఎయిడ్స్ అండ్ టీ.బి. విభాగ అధికారి డాక్టర్ రవి బాబు సంయుక్త%శీ% గా కడప నగరములో ఉన్న రేడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ బ్రుహద బ్లడ్ సెంటర్ , మరియు భోగా పార్వతమ్మ బ్లడ్ సెంటర్ లు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా అక్కడున్నటువంటి రిజిస్టర్స్ అన్ని పరిశీలించారు మరియు వారు పేషంట్ నుండి ఎంత పేమెంట్ తీసుకుంటున్నారు అనే విషయాలను , పేషెంట్ రిక్విజేషన్ ఫామ్ %aa% ఉచితంగా తీసుకున్నా వారికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకోన్నారు. దీనిలో భాగంగా పేషంట్ పేమెంట్ రిసిప్ట్, ఇష్యూ రిజిస్టర్స్ సక్రమంగా ఉన్నాయని తెలిపారు. బ్లడ్ బ్యాంకులో ఉన్న పేషెంట్ రిక్విజేషన్ ఫామ్, బ్లడ్ స్టాక్ రిజిస్టర్, డోనర్ రికార్డ్, క్యాంప్ రిజిస్టర్స్, క్రాస్ మ్యాచింగ్, డిస్కార్ట్ రిజిస్టర్, బ్లడ్ ఇష్యూ రిజిస్టర్, పేషెంట్ రిసీవ్డ్ మరియు ఫిజికల్ గా బ్లడ్ స్టాక్ ని పరిశిలించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తములో గవర్నమెంటు బ్లడ్ బ్యాంక్ కు ఇచ్చిన 30% బ్లడ్ క్యాంప్ రికార్డు ని, మంత్లీ డోనర్స్ అండ్ మంత్లీ ఇష్యూ రిజిస్టర్ మరియు బ్లడ్ కలెక్షన్ రూమ్, క్రాస్ మ్యాచింగ్ రూమ్, కాంపోనెంట్ ప్రిపరేషన్ రూమ్, వైరల్ స్క్రీనింగ్ రూమ్, పరిశీలించడం జరిగినది.అలాగే రక్తదాన శిబిరాల నిర్వహణా ఎక్కువ చేయాలని, అందులో సేకరించినా వాటిలో 30% ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ఇవ్వాలని , లేని పక్షములో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఏపీ సాక్స్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎల్. అలీ హైదర్ , ఎపిడమలజిస్ట్ యస్ .ఖాజా పాల్గోన్నారు.

# మూడు దిక్కుల సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి

- వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



**కర్నూలు పత్తికొండ మార్చి 12:-** ఎన్నికల సమయంలో మూడు దిక్కులుగా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ చేసిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రశ్నించారు. కర్నూల్ లో బుధవారం నిర్వహించిన యువత పోరు కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు. కర్నూల్ ధర్నా చౌక్ లో పార్టీ ఆవిర్భావ వేడుకలలో మాట్లాడుతూ ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా కూటమి ప్రభుత్వం మోసగించిందని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా కర్నూల్ ధర్నా చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు తలపెట్టిన "యువత పోరు"లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ ర్యాలీ లో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ముట్టడించి కలెక్టర్ కి వినతిపత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఆలూరు,ఎమ్మెల్యేలు బాలనాగిరెడ్డి ,విరుపాక్షి మాజీ ఎమ్మెల్యేలు సాయి ప్రసాద్ రెడ్డి , మాజీ ఎంపీ బుట్టా రేణుక, కోడుమూరు సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్, రాష్ట్ర పార్టీ నాయకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, జిల్లా పార్టీ నాయకులు,ఎం పి పి లు, జడ్పీటీసీ లు సర్పంచ్ లు, ఎం పి టి సి లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను ప్రోత్సహిస్తే అనుకున్న లక్ష్యం చేరుకుంటారు



**పత్తికొండ రూరల్ మార్చి 12:-** విద్యార్థి దశలోనే వారిని ప్రోత్సహిస్తే వారు ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని అందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి ఎంతో అవసరమని పత్తికొండ అర్బన్ సీఐ జయన్న, పందికోన సర్పంచ్ మంజుల అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పందికోన గ్రామ లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పత్తికొండ అర్బన్ సీఐ జయన్న , మరియ పందికోన సర్పంచ్ మంజుల చేతుల మీదగా విద్యార్థులకు పరీక్ష అట్టలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రెహమాన్, విద్యా కమిటీ చైర్మన్ గువ్వల రంగస్వామి, గ్రామ పెద్దలు మాలాద్రి, కడవల సుధాకర్, చెన్నమ నాయుడు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పెద్దయ్య, మరియు హరికృష్ణ, సుదర్శన్, ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**ఆస్పరి మార్చి 12:-** ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామంలో జరుగుతున్న ఊరు దేవర సందర్భంగ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన ఆలూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు మహేంద్ర నాయుడు ను ఘనంగా సన్మానించారు. బుధవారం గ్రామ యువత,ప్రజల స్వాగతం మేరకు పుటకలమర్రి గ్రామంలో జరుగుతున్న ఊరు దేవర కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామాల్లో కాంగ్రెస్పై రోజురోజుకు ఆత్మీయ అభిమానులు పెరుగుతున్నాయని అన్నారు.దేవర కార్యక్రమంలో పాల్గొని ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న కడపలో మాజీ సైనికుల భారీ ర్యాలీ

**కడప రూరల్ మార్చి 12: –** మాజీ సైనికులు చేసిన సేవలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మాజీ సైనికుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి యం.డి.రజాక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యక్ష సేవలు, సంక్షేమ పథకాలు, వితంతువుల గౌరవం, ఆర్థిక సహాయం, వైద్య, ఆరోగ్యసేవలు, పింఛన్, భూ సమస్యలు, విద్యా అవకాశాలు, వైకల్య పింఛన్, సీఎస్డీ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం, సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ సైనికుల ర్యాలీని నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. గ్రీవెన్స్ పరిష్కారం స్టాళ్లుఈ ర్యాలీలో గ్రీవెన్స్ పరిష్కారం స్టాళ్లు ఏర్పాటు చేయబడతాయి, పింఛన్, ఎస్ పి ఏ ఎస్ హెచ్ సంబంధిత సమస్యలు, వైకల్య పింఛన్, కుటుంబ పింఛస్, పెండింగ్ అరియర్స్ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. సంబంధిత సమస్యలను తక్షణ పరిష్కారం చూపబడతాయి.హెచ్ సి హెచ్ ఎస్ బ్యాంకులు, రికార్డు కార్యాలయాలు, పి సి డి ఎ నుండి అధికారులు హాజరై సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరిస్తారు.హెచ్ సి హెచ్ ఎస్ మెడికల్ క్యాంప్: వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలులు చేసి మందుల పంపిణీ చేయబడుతాయి. సి ఎస్ డి స్టాల్: సి ఎస్ డి క్యాంటీన్ కార్డుల పునరుద్ధరణ, అర్హత సమస్యలు, అందుబాటులో ఉన్న వస్తువులు గురించి అవగాహన కల్పించబడుతుందిరికార్డ్ ఆఫీస్: సర్వీస్ డాక్యుమెంటేషన్, రెండవ భాగంలో ఆర్దర్ల సాధ్యంఆర్థిక సహాయం బ్యాంక్ స్టాళ్లు: ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సాయంవీరనారీమణులు గౌరవ కార్యక్రమం:యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల భార్యలకు (వీరనారీమణులు), శౌర్య అవార్డు గ్రహీతలకు ప్రత్యేకంగా సన్మానం. ఈ కార్యక్రమం ద్వారా వారి సేవలను గుర్తించి, వారికి పౌరసత్తా, గౌరవం మరియు సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించడం ముఖ్యమైనది.భూ సమస్యలు %aa% చట్టపరమైన పరిష్కారం:మాజీ సైనికుల కుటుంబాలు వ్యవసాయ భూములు, భూసమస్యలు, విద్య, ఉద్యోగ అవకాశాలు వంటి సమస్యలపై తగు సూచనలు, సలహాలు అందించడంతో పరిష్కారం చూపబడును. వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై సహాయం పొందవచ్చు.ఉద్యోగ %aa% పునరుద్యోగ అవకాశాలు:ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఇతర సదుపాయాలు :ఉచిత భోజనం, రవాణా సౌకర్యం అందించబడుతుంది.మరిన్ని వివరాలకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి. కడప మరియు అన్నమయ్య జిల్లా 8688817828 సంప్రదించగలరు.ఉమ్మడి జిల్లాలోని మాజీ సైనికులు, వీరనారీమణులు వారి కుటుంబ సభ్యులు ఈ ర్యాలీకి హాజరై విలువైన సలహాలు, సూచనలు పొంది తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లాల జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# రాజుపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్



**ప్రొద్దుటూరు మార్చి 12:-** ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని రాజుపాలెం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ లో సి.సి.టి.ఎన్.ఎస్ పనితీరును పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.కోర్టు లో ఉన్న కేసుల విచారణ త్వరిత గతిన జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుమునుపు కమలాపురం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగిందిజిల్లా ఎస్.పి వెంట ప్రొద్దుటూరు డి.ఎస్పీ పి.భావన, ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ బాల మద్దిలేటి, ఎస్.ఐ వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.

# వైయస్సార్సీపి పిలుపుమేర యువత పోరు ఫీజు రీయింబర్స్మెంట్



**కడప మార్చి 12:-** వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు (ఫీజు రియంబర్స్మెంట్) కడప పార్టీ కార్యాలయం నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైయస్ఆర్ సీపీ నాయకులు వేలాదిగా తరలి వెళ్లి కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున నాదాలు చేసి కలెక్టర్ కి ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అమ్జాద్బాషా, మాజీ ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ రెడ్డి లు డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పది నెలల్లో నే నిలిచిన కూటం ప్రభుత్వం వ్యతిరేకత కి సాధ్యంగా నిలిచిన యువత పోరు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటం ప్రభుత్వం మాసాలపై ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది విద్యార్థుల కు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంచి భవిష్యత్తుని ఇచ్చారన్నారు.అదే విధంగా వైఎస్ జగన్ 90 శాతం మందికి ఫీజు రీయింబర్స్మెంట్, విద్య దీవెన, వసతి దీవెన అందించారు. 5వ త్రైమాసికం జరుగుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ ఈ ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు.7200 కోట్లు ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి,ఫీజులు చెల్లించక పోవడంతో విద్యార్థులు కూలీపనులకు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొందన్నారు. సి ఎంచంద్రబాబు నాయుడు ఎన్.టి.ఆర్ ను వెన్నుపోటు పొడిచారన్నారు. ప్పట్లో మద్యపాన నిషేధం కు తూట్లు పొడిచాడు. ఈరోజు విద్యార్థులను నిలువునా మోసం చేశాడు.2014 లో కూడా ఎలాంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగనన్న విద్య దీవెన, వసతి దీవెన 18వేల కోట్లు జగనన్న ఖర్చు చేశారన్నారు.నేడు అమ్మఒడి లేదు, విద్యా దీవెన లేదు, టోఫెల్ లేదు, సీబీఎస్.ఈ లేదు, బైజ్యూస్ కంటెంట్ లేదు.పేద విద్యార్థులు జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలు ఆడుతోందన్నారు.7200 ఏడాదికి నిరుద్యోగ భృతి కు ఖర్చు చేయాలి, రూపాయి కూడా బడ్జెట్ లో కేటాయించలేదు.17 మెడికల్ కాలేజి లు రాష్ట్రానికి తీసుకు వచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆధీనంలోనే మెడికల్ కాలేజీలు నిర్వహణ ఉండాలి.ఇంత దారుణమైన పాలన ఎప్పుడు చూడలేదన్నారు.సూపర్ సిక్స్ హామీలు గాలికి కలిసి పోయాయి.రాజధాని నిర్మాణం చేస్తాను అంటే కాదు, ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలి.ఫీజు పోరు పై నిరంతరం కొనసాగుతుంది. గతంలో ఉన్న మద్యం బ్రాండ్ లనే అమ్మకాలు చేస్తున్నారు. మద్యం రేట్లు పెంచి మరి దోచుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ సురేష్ బాబు, బద్వేల్ ఎమ్మెల్యే సుధా , ఎమ్మెల్సీలు డిసి గోవింద్ రెడ్డి, రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, రెడ్డి,సుధీర్ రెడ్డి, కమలాపురం ఇన్చార్జ్ నరైన్ రామాంజనేయరెడ్డి, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా విద్యార్థి విభాగమ అధ్యక్షుడు గురు సాయి దత్త, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు శివారెడ్డి, వైయస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా స్టూడెంట్ యూనియన్ , పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వైయస్ఆర్ సీపీ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు ,పాల్గొన్నారు.

# విద్యకు పెద్దపీట వేసిన వైసీపీ ప్రభుత్వం

**ప్రొద్దుటూరు మార్చి 12:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యకు పెద్ద పీట వేశారని మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వసంత పేట లోని మున్సిపల్ ఆఫీసు వద్ద గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు, అమ్మఒడి, మధ్యాహ్న భోజనం వంటి పథకాలతో విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించారని వివరించారు. నవరత్నాలతో సంక్షేమం అందించారని, ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# లెదర్ పార్కులు నిర్మాణం జరపాలి: బుల్లా



**మంగళగిరి మార్చ్ 12:–** రాష్ట్రంలో లెదర్ పార్కులకు స్థలాలు కేటాయించి ఉన్నాయని, ప్రభుత్వం చొరవ తీసుకొని లెదర్ పార్కులు నిర్మాణంకు ముందుకు రావాలని, ఆంధ్రప్రదేశ్ చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు అన్నారు. రాష్ట్రంలో చర్మకార సమస్యలపై రాష్ట్ర పర్యటనలో భాగంగా ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పర్యటనలు ముగించుకొని బుధవారం మంగళగిరి వచ్చిన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చర్మకార సమస్యలపై మూడు విడతలుగా 19 జిల్లాలు పర్యటించడం జరిగిందని, నాలుగవ విడతగా ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలు పర్యటించడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లా పర్యటిస్తే రాష్ట్రవ్యాప్తంగా పర్యటన పూర్తవుతుందన్నారు. ఆయా జిల్లాలోని కలెక్టర్లను చర్మకారులతో కలిసి సమస్యలను వివరించడం జరిగిందన్నారు. కలెక్టర్లు సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నైజీరియా దేశస్థులతో జరిపిన చర్చలలో వారు లెదర్ పార్కులు నిర్మాణంకు ఆర్థిక సహకారం ఇస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో లెదర్ పార్కులకు స్థలాలు కేటాయించి ఉన్నాయని, అయితే నిర్మాణం చేయవలసి ఉందన్నారు. జూన్ నెలలో చర్మకారుల సమస్యలపై చర్మకార రథయాత్ర ప్రారంభించి 175 నియోజకవర్గాలు పర్యటించడం జరుగుతుందన్నారు. చర్మకారుల రథయాత్ర మంగళగిరి నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ముసుకుడి రాము, జిల్లా నాయకులు ముసుకుడి సురేష్, సంసోన్, తాడికొండ నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు చీలి మస్తాన్, దళితులు నాయకలు బూసి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో ప్రజలను దైవభక్తిలో నడిపించాలి

**● సత్యం వైపు సమాజాన్ని నడిపించడమే మా ధ్యేయం: కె.కె సుధీర్**



**కడప మార్చి12:–** నగరం ప్రకాష్ నగర్ నందు వున్న ప్రార్థన మందిరంలో పాస్టర్ పాలగిరి జాన్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సమావేశానికి తిరుపతి ప్రాంతానికి చెందిన క్రీస్తు సంఘం దైవజనులు కె.కె సుధీర్, వి.సుభాష్ చంద్రబోస్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కె.కె సుధీర్ మాట్లాడుతూ ప్రజలందరూ మూడు నమ్మకాల వైలు మగ్గు చూపకుండగా, అజ్ఞానాన్ని అనుసరించక, సత్యాన్ని స్వీకరించి దైవభక్తితో మెలగాలని, ఐకమత్యంతో ప్రతి దైవజనుడు ప్రజలను ఆధ్యాత్మికంగా చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. కృపా కాలనీకి చెందిన పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ క్రీస్తు మతాన్ని స్థాపించడానికి రాలేదని, ఆయన చెడు మార్గంలో ఉండే వారిని మంచి మార్గం వైలుకు నడిపించేందుకే యేసు క్రీస్తు బోధనలు ప్రజలకు ఉపయోగపడతాయని బాల్య దశ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఎదిగాలని సూచించారు. అనంతరం వచ్చిన విశ్వాసులు సేవకులు అనేకులు హాజరై ప్రజల క్షేమం కొరకు, ప్రభుత్వ పాలన ప్రజలకు అనుకూలంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సేవకులు వి.కిరణ్, పి.రవితేజ, జె.లక్ష్మి నారాయణ, పి.దానియేలు, యం.జ్ఞానేంద్ర, రాజ్ కుమార్, ఏ.అగస్టిన్ పాల్గొన్నారు.


# స్కౌట్ శిక్షణతో దేశభక్తి, ధైర్య సాహసాలు పెంపొందుతాయి

**● జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**



**రాయచోటి బ్యూరో మార్చి 12:–** విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు.రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాల నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నిర్వహిస్తున్న పెట్రోల్ లీడర్ శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం మధ్యాహ్నం ఆయన సందర్శించారు. గార్డ్ ఆఫ్ హానర్ తో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ పొందిన విద్యార్థులకు శారీరిక దారుఢ్యంతో పాటు బంగారు భవిష్యత్తు సమకూరుతుందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదిగేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్కౌట్ లో చేరడం ద్వారా విద్యార్థులకు నైతిక విలువలు, మానవతా విలువలు పెంపొందుతాయన్నారు. విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్లకు సర్టిఫికెట్లను అందజేశారు.అనంతరం అర్చన కళాశాల కరస్పాండెంట్ పాపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన 250 మంది విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానములో 5 రోజులు పాటు ఇస్తున్న శిక్షణకు అవసరమైన అన్ని వసతులను, భోజన సదుపాయాన్ని కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, ఏఎస్ఓసి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు మార్ల ఓబుల్ రెడ్డి, నాగరాజ, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, స్వర్ణలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**పత్తికొండ రూరల్ మార్చి 12:–** స్వచ్ఛత, పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కళాకారుల బృందం సభ్యులు కోరారు.బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలవాడ గ్రామంలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా కళాజాత బృందం సభ్యులు వివిధ కళారూపాల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అపరిశుభ్రత వల్ల కలిగే నష్టాలు, మురికి నీరు నిల్వ ఉంటే కలిగే రోగాలు, దోమల నివారణ, పరిశుభ్రత చర్యలు తదితర అంశాలపై పాటల రూపంలో ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా కళాజాత సభ్యులకు గ్రామ ప్రజలు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి: పాశం లక్ష్మీనరసయ్య



**మైదుకూరు మార్చి 12:–**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ లో ఈ నెల 14 న జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్య లో జన సైనికులు, వీర మహిళలు హాజరు కావాలని, సభను విజయవంతం చేయాలని మైదుకూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య పిలుపునిచ్చారు, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక జనసేన జరుపుకొనే పెద్ద పండుగ అని, కేంద్రస్థాయి లో జనసేన బలాన్ని, నాయకుల సత్తా నీ చాటే విధంగా జన సైనికులు పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ లో కష్టపడి పనిచేసే వారికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సముచిత స్థానం కల్పిస్తారని కనుక పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టు గా కృషి చేసి ఏటువంటి ఇబ్బందులు పడకుండా పార్టీనీ ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు, ఈ కార్యక్రమానికి వెళ్ళే ప్రతి కార్యకర్త కు సంభందిత సదుపాయములు కలుగజేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాశం కొండయ్య, రామ చంద్రుడు, గోపాల్, మురళీ, శ్రీను, రమణ ,శేఖర్, జయరాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డు మోసాలు అధికం... తీసుకోకుండా ఉండటమే ఉత్తమం: మంగళగిరి పట్టణ ఎస్ఐ నాయక్



**మంగళగిరి మార్చ్ 12:–** ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డ్ వలన మోసపోయి అనేకమంది పోలీస్ స్టేషన్ కు చేరుతున్నారని మంగళగిరి పట్టణ ఎస్సై నాయక్ తెలిపారు. క్రెడిట్ కార్డ్ ఇస్తామంటూ చెప్పిన వారి మాటలను నమ్మవద్దని ఆయన సూచించారు. తీసుకున్న సొమ్ముకు రెట్టింపు వసూలు చేస్తారని అన్నారు. కొన్నిసార్లు మనకు తెలియకుండానే క్రెడిట్ కార్డ్ హ్యాక్ అవుతుందని, పోయిన సొమ్మును క్రెడిట్ కార్డు ఉన్నవాళ్లు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. కొందరు లక్షల్లో కోల్పోతున్నారని, బ్యాంకర్లు సైతం తమకేమీ సంబంధం లేదని చేతులెత్తేస్తున్నారని బాధితులు చెబుతున్నట్లు చెప్పారు. ఈ తరహా ఫిర్యాదులు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. క్రెడిట్ కార్డు వలన మోసపోయిన వారు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక కార్యాలయం కూడా లేదని అన్నారు. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డును వినియోగించేవారు అప్రమత్తంగా ఉండాలని ఒకరకంగా చెప్పాలంటే క్రెడిట్ కార్డును తీసుకోకుండా ఉండటమే మేలని నేడు సైబర్ మోసాలను చూస్తుంటే అర్థమవుతుందని ఆయన సూచించారు.

# మూడవ రోజు శ్రీశ్రీశ్రీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**కడప మార్చి 12:–**:వల్లూరు మండలం, మాచ్చిరెడ్డి పల్లెలో మూడవ రోజు – శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవముల కార్యక్రమములుబుధవారం ఉ 8.45 గంటలకు చతు:స్థానార్చన, అయుత నారాయణ అష్టాక్షరీ హెూమము, నృసింహ మూలమన్త జపము, హెూమము, నృసింహ గాయత్రీ, నృసింహానుష్టుప్ మన్త్రహెూమము, నృసింహ మనరాజపదస్తోత్ర హెూమము, పూర్ణాహుతి, శాత్తుమొర మంత్రాలు పూజ కార్యక్రమం జరిగాయి.సాయంత్రం 5.30 గంటలకు లక్ష్మీసహస్ర నామ కుంకుమార్చన, చతుః స్థానార్చ, అష్టోత్తర శతవార శ్రీ సూక్త హెూమము, తత్త్వ హెూమము, పూర్ణాహుతి, శాత్తుమొర. కార్యక్రమం లో స్వామి వారి నామస్మరణ తో మారు మోగింది.ఈపూజా కార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర ఉపాయక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహ రెడ్డి వారి సతీమణి పుత్తా సరళమ్మ,కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి వారి సతీమణిపుత్తా చైతన్య రెడ్డి, యువనాయకుడు పుత్తా సాయి నరసింహ రెడ్డి, పాల్గొన్నారు.రాత్రి 9 గంటలకురంగస్థల పద్యముల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 4000/–,రెండవ బహుమతి 3000/–,మూడవ 2000/–, నాలుగో బహుమతి 1000 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలు వినియోగించుకోవాలి: డిఎస్పీ భావన

**ప్రొద్దుటూరు మార్చి 12:–** ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలు వినియోగించుకోవాలని డిఎస్పీ పూతి భావన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణం మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో తాళాలు వేసి వున్న ఇళ్లను లక్ష్యముగా చేసుకొని నేరస్తులు చోరీలకు పాల్పడుతున్నారని, కావున దొంగతనాలు నివారించుటలో ప్రజలు తమ సూచనలు పాటించిసహకరించాలని కోరారు. ప్రజలు ఇళ్ళు వదిలి వేరే వూర్లకు పోయేటపుడు సాధ్యమైనంతవరకు నగదు, బంగారు, వెండి ఆభరణాలు ఇండ్లలో పెట్టకుండా బ్యాంకు లాకర్లలో పెట్టి వెళ్ళాలని, ఏదైనా ఆత్మవసరమై వెళ్ళవలసి వస్తే మీ సంబంధిత పోలీస్ స్టేషన్ లో కానీ ప్రొద్దుటూర్ కమాండ్ కంట్రోల్ 9121100702 కు ఫోన్ చేసి ఎల్.హెచ్.ఎం.ఎసి. కెమెరాలు ఏర్పాటు చేయాలని సమాచారం అందిస్తే వారి ఇంటికి, వారి ప్రయాణం పూర్తయి తిరిగి వచ్చేంత వరకు కెమెరాలు బిగించి రక్షణ కల్పించబడుతుందని వివరించారు. ఎంత అత్యవసర స్థితిలో వున్నప్పటికీ ఎల్.హెచ్.ఎం.ఎస్ కొరకు రిక్వెస్ట్ పెట్టడం మరవరాదని సూచించారు. అదే విధంగా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడితే వెంటనే 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్ మెంట్లలో వుంటున్న వారు, కమ్యూనిటీ ఎంట్రన్స్ గేట్లలో మరియు ఇంటి ముందర ఖచ్చితంగా సి.సి కెమెరాలు అమర్చుకోవాలని, తప్పని సరిగా చురుకైన సెక్యూరిటీ గార్డును నియమించుకోవాలని వివరించారు. గేటెడ్ కమ్యూనిటీ ల లో గేటు వద్ద ఒక రిజిస్టరు పెట్టి, లోపల నివాసం వుంటున్న వారు తప్ప, బయటి నుండి ఎవరు వచ్చినా, వారి వివరాలు, ఫోన్ నంబర్ నమోదు చేసి కమ్యూనిటీలోకి వెళ్లాలని, ఏదైనా అనుమానాస్పదం అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు అపరిచిత వ్యక్తులను ఇండ్లలోకి అనుమతించరాదన్నారు. అంగళ్లకు, వ్యాపార సముదాయాలకు, ఇండ్లకు సి.సి కెమెరాలు అమర్చుకోవాలని, ఇంట్లో విలువైన వస్తువులు వున్నపుడు ఇంట్లో ఎవరో ఒకరు ఖచ్చితంగా వుండాలని, ఇంట్లో ఎవరూ లేకుండా ఏదైనా చిన్నపాటి పని పై బయటికి పోవలసి వస్తే ఇంట్లో బీరువాలకు, ఇంటి వాకిళ్ళకు తాళాలు వేసి ఇరుగురు పొరుగు వారికి చెప్పి వెళ్లాలని, పెద్దలు ఎవరూ తోడు లేకుండా చిన్న పిల్లలకు విలువైన ఆభరణాలు వేసి బయటకు పంపరాదని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో పోలీసు గస్తీ ముమ్మరము చేశామని, జరిగిన ఒకటి, 2 దొంగతనముల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నేరస్తులను పట్టుకొని చోరీ కాబడిన ఆస్తి రికవరీ చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆస్తుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని దొంగతనముల నివారణకు తమ వంతు సహకారము అందించగలరని కోరారు.



# ఆటోమొబైల్ షాప్ దగ్ధం ఘటనలో కేసు నమోదు

**మంగళగిరి మార్చ్ 12:** మంగళగిరి ఆటోనగర్ లోని ప్లాట్ నెంబర్ 93లో ఉన్న ఆటోమొబైల్ దుకాణాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి తగులు పెట్టారని బాధితుడు షేక్ జానీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది వాహనంతో ఘట న స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు మంగళవారం రాత్రి తెలిపా రు ఈ ఘటనలో రెండు లక్షల 50 వేల రూ.లు ఆస్తి నష్టం సంభ వించి ందని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పెనుమాక గ్రామంలో సి.యమ్ రిలీఫ్ ఫండ్ అందజేత



**తాడేపల్లి మార్చ్ 12:–** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐ టి ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ చొరవతో పెనుమాక గ్రామానికి చెందిన భవనం కారుణాకర రెడ్డి కి రూ. 3,06,000/అక్షరాల మూడు లక్షల ఆరు వేల రూపాయలు ,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును తాడేపల్లి మండలతెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు,పెనుమాక గ్రామ టిడిపి అధ్యక్షులు పాలెపు వీరేంద్రనాద్(బాబి) కారుణాకర రెడ్డి ఇంటికి వెళ్లి అందజేసారు.తమకు సి.యమ్ రీలీఫ్ ఫండ్ ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపిన భవనం కారుణాకర రెడ్డి కుటుంబంఈ కార్యక్రమంలో కళ్ళం రాజశేఖరరెడ్డి, పఠాన్ జానీ ఖాన్,డోలా కళ్యాణ్,కోట పృథ్వి,అందే బాబురావు ,తాడేపల్లి మండల ఐ టిడిపి కోఆర్డినేటర్ కొల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మహిళల అభ్యున్నతి

**- మహిళలకు మూడో రోజు శిక్షణ**



**పత్తికొండ మార్చి 12:–** మహిళలు ఇండ్ల వద్ద ఖాళీగా కూర్చోకుండా వారు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందేలా వారికి శిక్షణ ఇస్తామని ఎంఎంఎస్ ఆఫీస్. దేవేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ శ్రీ శక్తి భవన్లో మూడవరోజు మిల్లెట్ బేకింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలతో బేకరీ ఐటమ్స్ ప్లమ్ కేక్, బిస్కెట్లు తదితర తినుబండారాల తయారీపై మహిళలకు శిక్షణ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏపిఎం సిసి వివోఏలు, అకౌంటెంట్లు హాజరు అయ్యారు.

# నిత్యజీవితంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి: మున్సిపల్ కమిషనర్ డి రాముడు

**పులివెందుల అర్బన్ మార్చి 12:** నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించి భవిష్యత్తు తరాలకు నివాస యోగ్యమైన పరిసరాలను అందించడం మన అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ డి రాముడు తెలిపారు. పులివెందుల పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ నందు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా కలిగే నష్టాల గురించి తెలియజేశారు.మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.





## నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాం

**పత్తికొండ కర్నూలు మార్చి 12:-** వైఎస్ఆర్సిపి పార్టీ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను గమ్ము చేయకుండా పార్యభివృద్ధి కోసం పాటుపడతామని మాజీ సర్పంచ్ సోమశేఖర్, శ్రీరంగడు అన్నారు. బుధవారం పత్తికొండకు చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు సోమశేఖర్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,శ్రీరంగడు మేధావుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపికైన సందర్భంగా కర్నూల్ లో ఉన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ పార్టీకోసం పనిచేస్తున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అనంతరం శ్రీరంగడు,సోమశేఖర్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కమిటీ లో పార్టీ పదవి ఇచ్చినందుకు ఎల్లవేళలా పార్టీ అభివృద్ధి కోసం, కంగాటి శ్రీదేవి గెలుపు కోసం శ్రమిస్తామని, పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పార్టీని బలేపేతం చేసుకుంటూ ముందుకు పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ,నియోజవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్పై కలెక్టర్కు వినతి పత్రం



**తొండూరు మార్చి 12:-** వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైయస్ఆర్ కడప జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో "యువత పోరు(ఫీజు రీయింబర్స్మెంట్)" కడప పార్టీ కార్యాలయం నుంచి విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు, వైయస్ఆర్ సీపీ నాయకులు వేలాదిగా తరలి వెళ్లి కలెక్టర్ కి ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు, జిల్లా స్టూడెంట్ యూనియన్, పార్టీ అనుబంధీ బాగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు మహిళలు ప్రజాప్రతినిధులు నాయకులు వైఎస్ఆర్సిపి ఉడవగండ్ల పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## యువత పోరులో,మండల యూత్ వింగ్ అధ్యక్షుడు బి.వన్నూరుస్వామి

**బొమ్మనహల్ మార్చి 12:-** విద్యార్థిని విద్యార్థులు,సమస్యలు పరిష్కరించాలని కోరుతూ,స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన"యువత పోరు" ర్యాలీలో,వైయస్ఆర్సిపీ, రాయదుర్గం నియోజకవర్గం యువ నాయకుడు,మెట్టు విశ్వనాథరెడ్డి, తో బొమ్మనహల్ మండల యూత్ వింగ్ అధ్యక్షుడు బి.వన్నూరుస్వామి,పాల్గొన్నారు,ఇ కార్యక్రమంలో మొదటగా జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలోని దివంగత నేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, అనంతరం రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి,ర్యాలీగా కలెక్టరేట్ ను చేరుకున్నారు. అనంతరం యువత సమస్యలపై కలెక్టరు కి కు వినతిపత్రం సమర్పించి వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు,ఇ కార్యక్రమంలో,దేవగిరి రామాంజినేయులు,సింగేపల్లి సురేష్,బంగి వన్నూరుస్వామి, కందేపల్లి అనిల్,మరియు వైయస్ఆర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు,



## శ్రీ శ్రీ హోలీస్టిక్ హాస్పటల్ ప్రొద్దుటూరు నందు పలు రకాల వ్యాధులకు

● ఆరోగ్యశ్రీ మరియు ఈహెచ్ఎస్ సేవలు అందుబాటుల్లో...



**ప్రొద్దుటూరు మార్చి 12:** స్థానిక గాంధీ రోడ్డు లోని శ్రీశ్రీ హోలీ స్టిక్ హాస్పటల్ ప్రొద్దుటూరు నందు గుండె సంబంధిత సమస్యలకు, ఎముకల సంబంధిత సమస్యలకు, యాక్సిడెంట్ కేసులకు, తల నరముల సంబంధిత సమస్యలకు, ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఓపి ఉచితంగా చూసి అవసరమైన వారికి సర్జరీలు ఉచితంగా చేయబడునని శ్రీ శ్రీ హోలీ స్టిక్ హాస్పటల్ సీఈఓ శరత్ తెలిపారు. బుధవారం స్థానిక హాస్పిటల్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో మొట్టమొదటిసారిగా కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, న్యూరో సర్జరీ న్యూరాలజి, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, పాలీటామా గైనకాలజీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్ సంబంధిత సమస్యలన్నిటికీ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఈ ఒక్క హాస్పటల్లో ఇన్ని ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ ప్రొద్దుటూరు చుట్టుపక్కల ఉన్న జమ్మలమడుగు మైదుకూరు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, దువ్వూరు లాంటి అన్ని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని వారి కోసం ప్రత్యేకమైన కార్డియాక్ హెల్త్ ప్యాకేజ్ మరియు డయాబెటిక్ హెల్త్ ప్యాకేజీని ప్రారంభించామని, దీనిలో దాదాపు 3700 విలువగల టెస్టులను కేవలం 499 రూపాయలకు డయాబెటిక్ ప్యాకేజీని అందించడం జరిగిందని వివరించారు. మరియు 4000 రూపాయల విలువ గల కార్డియాక్ హెల్త్ ప్యాకేజీని కేవలం 999 రూపాయలతో ప్రారంభించామన్నారు. కావున 40 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఈ ప్యాకేజీల ను సద్వినియోగ పరుచుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ప్రముఖ జనరల్ మెడిసిన్ డాక్టర్. మరియు అసిస్ట్ జనరల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు. ఇలాంటి ప్యాకేజీలను మనం ఆరోగ్యంగా ఉన్నా కూడా సంవత్సరంకు ఒక్కసారి అయినా హెల్త్ చెకప్స్ చేయించుకోవడం వలన ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు.

## ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులు సీఎం యాప్ను డౌన్లోడ్ చేసుకోండి

● జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్

**రామాపురం మార్చి 12:-** ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు సీఎం యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలనిజిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ అన్నారు ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చిట్లూరు గ్రామం కంది రైతులతో సమాన పొయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.కంది పండించే రైతులు రైతు సేవ కేంద్రం లో ఈక్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ విధంగా ఈ క్రాప్ నందు నమోదు



అయిదవారు సీఎం యాప్న నమోదు చేసుకోవాలని కోరారు రైతుల నుంచి కంది కొనుగోలు కేంద్రము రాయచోటి మార్కెట్ యాడ్ నందు కందికి కింటాలుకు 7,550 రుపాయిల మద్దతు ధర కలదని రైతులకు వివరించారు . పియం కిసాన్ రైతులు తప్పని సరిగాం (ఫార్మర్ రిజిస్ట్రేషన్) విశిష్ట సంఖ్య నమోదు చేయించు కోవాలని తెలిపారు. ఈ విశిష్ట సంఖ్య వున్న రైతులకు భవిష్యత్తులో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా వచ్చే పథకాలకు, వ్యవసాయ యాంత్రికరణ పథకము గురించి వివరించారుపంటల భీమా పథకము దాని వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు పంట –నమోదు చేయబడిన రైతుల జాబితాను సామాజిక తనికీ నిమిత్తం ఉంచదమైనదిని ఏదైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 19 వ తేది రైతునవా సిబ్బందికి తెలియ – జేయాల్సినదిగా తెలిపారు. ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. నాగమణి ప్రకృతి ఏఈఓ ప్రపంజం వి హెచ్ ఎ యాసిన్ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లింగాల హైస్కూలుకు పూర్వ విద్యార్థులు వాటర్ కూలర్ వితరణ

● లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్

**లింగాల మార్చి 12:-** తాముచదివిన బడిని, తమను తీర్చిదిద్దిన అమ్మఒడిని మర్చిపోకుండా, 30 సంవత్సరాల క్రితం తాము విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తమ ముందు చేయూతనందించేందుకు ముందుకు వచ్చిన 1997– 98 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల సేవాస్ఫూర్తి అమూల్యమైనదని, వారిని ఆదర్శంగా తీసుకుని లింగాల హైస్కూలు పూర్వవిద్యార్థులు ఇక్కడ చదువు తున్న పేదవిద్యార్థులను ఆదుకోవాలని లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. లింగాల మండలకేంద్రంలోని ఎగువ లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో 1997 –98 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు కొన్నిరోజుల క్రిందట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసి, అకాల మరణం చెందిన తమ స్నేహితుడు గురుప్రసాద్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడమే గాక, పాఠశాలకు వాటర్ కూలర్ ను సమకూర్చుతామని గతంలో ఇచ్చిన హామీమేరకు, నేడు తోటివిద్యార్థుల సహకారంతో పాఠశాలకు వాటర్ కూలర్ ను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారి సేవాతత్పరతను పలువురు అభినందించారు.ఈకార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, దివ్యా%శీ%గుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, పాఠశాల సిబ్బంది బాబయ్య, షరీఫ్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్ధిదారుల్లో సంతృప్తి ఉండాలి

● స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు మార్చి 12:-** మహిళా సంఘాల సభ్యులతో ఎం ఎస్ ఎమ్ ఈ ల ఏర్పాటుకు డీపీఆర్ లు రూపొందించాలని,రెవెన్యూ సర్వీసులు, సర్వే, పౌర సరఫరాలు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవలు తదితర అంశాల్లో లబ్ధిదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, ఆయా శాఖలకు సంబంధించి డేటా తీసుకుని, వ్యతిరేకత అంశాల్లో తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రంజిత్ భాష అధికారులను ఆదేశించారు. చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని శాఖల అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు.ఆయా శాఖల సమీక్షలో భాగంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంఘాల సభ్యులు 50 లేదా వంద మందితో క్లస్టర్ లుగా రూపొందించి, వారితో ఓర్వకల్లు ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు లో ఎం ఎస్ ఎమ్ ఈ లు ఏర్పాటు చేయించాలని ఏపీఐఐసీ జడ్ఎం, మెప్మా పీడీ, డిఆర్డిఏ పిడి, ఇండస్ట్రీస్ జిఎంను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు వారం లోపు డీపీఆర్ లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తడకనపల్లి కోవా తయారీదారులు, జూట్ బ్యాగ్ ఉత్పత్తులు చేసే వారు తదితర సంఘాల మహిళలను గుర్తించి, ఇందుకోసం ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఐఐసీ ద్వారా వీరికి సరిపడినంత భూమిని కేటాయించి, షాపులు నిర్మించడం జరుగుతుందన్నారు.అలాగే ఉత్పత్తుల మార్కెటింగ్ కు కంపెనీలను టైప్ చేస్తామని, పీఎంఈజీపి, ముద్ర తదితర పథకాల ద్వారా రుణాలను ఇప్పించి, వారికి తగిన సహకారం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు, మార్కెట్ యార్డులు, రైతు బజార్లు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక సంస్థలు తదితర ప్రాంతాల్లో ఈ నెల మూడో శనివారం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి శాఖల వారీగా కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్ధారించారని, ఆ మేరకు వాటికి ర్యాంకింగ్ లు ఇస్తారని కలెక్టర్ తెలిపారు.చర్యలు తీసుకున్న వివరాలను యాప్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.వ్యవసాయ అనుబంధ శాఖల సమీక్షలో భాగంగా వచ్చే ఏడాదికి లక్ష్యంగా నిర్దేశించిన 64 వేల ఎకరాలకు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేలా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు చర్యలు తీసుకోవా లని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.. ఏపీఎంఐపీకి సంబంధించి, మంజూరు ఉత్తర్వులు జారీ చేసినవారికి డ్రిప్పు పరికరాల ఇన్స్టలేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఎంఐపి పిడిని ఆదేశించా రు. జలవనరుల శాఖకు సంబంధించి జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు,చేపట్టాల్సిన ప్రాజెక్టులు, ఆయకట్టు వివరాలు, సాగు, తాగునీటి అవసరాలు, కేటాయించిన బడ్జెట్, ఖర్చు తదితర పూర్తి వివరాలతో సమగ్రమైన నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ జలవనరుల శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కు సంబంధించి మార్చి నెలాఖరుకు నిర్దేశించిన పని దినాల లక్ష్యాన్ని కచ్చితంగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరున నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్కు ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను సిపిఓ కు అందజేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఓ హిమ ప్రభాకర రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకో..

**హనుమకొండ, మార్చి 12:** మా నేతలపై హద్దు, పద్దు లేకుండా మాట్లాడుతున్నారని, ఇకనైనా ఆత్మ విమర్శన చేసుకుని, అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైఫిల్ చేతపట్టుకొని, ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసిన మిమ్ములను తెలంగాణ సమాజం మరిచిపోదన్నారు. అలాంటి మీరు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి ప్రత్యేక తెలంగాణ సాధించిన కేసీఆర్, హరీశ్ రావులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగకు ఓరుగల్లు వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ ప్రత్యేక స్థానం ఉందన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేం అన్నారు. రాజకీయాల్లో విమర్శలకు ఓ హద్దు, పద్దు ఉంటుందని, ఏం మాట్లాడుతున్నావో నీకేమైనా అర్థం అవుతుందా.. అని ప్రశ్నించారు. 25 ఏండ్ల పండుగ జరుపుకొంటున్న వేళ ఇలా విమర్శలు చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న నాయిని తనే వరంగల్ నగరాన్ని నిర్మించినట్లు ఫోజులు కొడుతుండడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి లో మీరు ఉన్నారని, ముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని హితువు పలికారు. కేవలం 15 నెలల్లోనే కాంగ్రెస్ పై తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో వాడవాడలా రోడ్లు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కాళోజీ కళాక్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు, నయీమ్నగర్ నాలా, వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశాం. మీరు ఏం చేశారో అంచనా వేసుకో.., నీకు ఉన్న అనుభవరీత్యా తెలుసుకో మిత్రమా అంటూ మరో మార్పు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, నాయకలు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, సారంగపాణి, నయీమొద్దీన్, రవీందర్ రావు, నార్లగిరి రమేష్, యాదగిరి, జానకి రాములు, రాజు, పరుశురాములు, ఖలీల్, మహేష్, రఘు, శ్రీధర్, ప్రశాంత్, వెంకన్న, యాకుబ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం,
13 మార్చి 2025



# గృహ నిర్మాణ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం

**● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు మార్చి 12:–** బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ లబ్దిదారులకు అందజేయనున్న అదనపు ఆర్థిక సహాయం అంశంపై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి డిసెంబర్ 10, 2024 తర్వాత నిర్మాణంలో పురోగతి లో ఉన్న ఇళ్లకు సంబంధించిన లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ . ఆర్టీ నెం .09 తేదీ 10-03-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు, పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.జిల్లాలో హౌసింగ్ కింద 39 వేల వరకు ఇళ్లను మంజూరు కాగా, ఇందులో 22 వేల 590 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇంకా 16.91 వేల ఇళ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. హౌసింగ్ పథకం కింద 9 వేల 446 మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ లబ్దిదారులు ఉన్నారని, ఇందులో 4 వేల 28 మంది ఎస్సీ లు, 5 వేల 170 మంది బీసీ లు, 248 మంది ఎస్టీ లు ఉన్నారన్నారు.జిల్లాలో ఎస్సీ, బిసి లకు అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు అదనంగా 75 వేల రూపాయలు, పివిటిజి లకు అదనంగా లక్ష రూపాయలు ఇవ్వడం ద్వారా జిల్లాలో అదనంగా 47.85 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు.మరో 2 రోజుల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు, హౌసింగ్ ఇన్చార్జి లు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సాయం గురించి వివరిస్తారన్నారు. వారందరికీ కూడా మరల ఎఫ్ టీ ఓ జెనరేట్ చేసి హౌసింగ్ పథకం కింద అదనపు ఆర్థిక సహాయం అందచేస్తారన్నారు. డిసెంబర్ 10, 2024 నాటికి ప్రోగ్రెస్ లో ఉన్న ఇళ్ళ నిర్మాణ లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సాయం వర్తిస్తుందన్నారు.జిల్లాలో బేస్మెంట్ లెవెల్ లో 7 వేల 900 మంది ఇళ్ళు ఉన్నాయని, ఎల్ ఎల్ లో 1000 ఇళ్ళు, రూఫ్ లెవెల్ లో 1500 ఇళ్ళు, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని, వివిధ కారణాల వల్ల ఇళ్ళ నిర్మాణాలు ఆగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సాయాన్ని వినియోగించుకుని ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ గృహ లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు.ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇప్పటివరకు 39 వేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు.ఇళ్ళ స్థలం, ఇల్లు మంజూరు కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రెస్ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో మోసం చేసిన కూటమి ప్రభుత్వం



**కర్నూలు ఆలూరు మార్చి 12:–** సూపర్ సిక్స్ పథకాలతో కూటిమై ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. బుధవారం వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూల్ లో నిర్వహించిన యువత పోరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ విద్యను ప్రైవేటుపరం చేస్తే వైఎస్ఆర్ పార్టీ సహించదు అన్నారు.పేద విద్యార్థులకు మెడికల్ వైద్య విద్యను అందించాలనే లక్ష్యంతోనే 17 మెడికల్ కాలేజీ లకు నాడు శ్రీకారం చుట్టిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికేంద్రం ఇస్తానన్న మెడికల్ సీట్లను వద్దని చెప్పిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని తెలిపారు.ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని,పేదలకు కార్పొరేట్ విద్యను అందించాలని లక్ష్యమే నాటి వైయస్సార్ ధ్యేయం అని తెలిపారు.సూపర్ సిక్స్ పథకాలతో మరోసారి ఏపీ ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేశారనికర్నూల్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి,మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుట్ట రేణుక గారు ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీపీలో జడ్పిటిసిలు కన్వీనర్లు సర్పంచులు పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు స్టూడెంట్ యూనియన్ లీడర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మౌలిక సదుపాయాలు సహాయం

**● విద్యార్థులకు అవసరమయ్యే వస్తువులు పంపిణీ**

**● ఇష్టపడి చదవండి ఉన్నత శిఖరాలకు వెళ్ళండి**

**● ఎస్ఎంఎస్ కంపెనీ సీఈవో రిటైర్డ్ ఎ ఎస్పీ ఖలీల్ సౌదాగర్**



**పులివెందుల రూరల్ మార్చి 12:–** మబ్బుచింతలపల్లె ఎంపీపీ స్కూల్ లో యురేనియం ప్రాజెక్ట్ లోని ఎస్ఎంఎస్ కంపెనీ తరపున కుర్చీలు, పుస్తకాలు పరీక్షరాస్య ఆటలు లు, పెన్సిల్ బాక్స్ లు , కంపాస్ బాక్స్ లు , స్కేల్ లు , మ్యాపులు , సైన్స్ చార్ట్ లు మొదలగు వాటిని స్కూల్ హెడ్ మాస్టర్ రామాంజులరెడ్డి, టీచర్ చంద్ర శేఖర్ రెడ్డి వారి సమక్షంలో ఇవ్వడం జరిగినది. దీనికి సంబంధించి హెడ్ మాస్టర్ వారి స్కూల్ తరపున మరియు బడిపిల్లల తరపున ఎస్ఎంఎస్ కంపెనీ సీఈవో రిటైర్డ్ ఎ ఎస్పీ ఖలీల్ సౌదాగర్ కి మరియు డీజీఎం సురేష్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఎస్ఎంఎస్ కంపెనీ సీఈవో రిటైర్డ్ ఎ ఎస్పీ ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు క్రమం తప్పకుండ బడికి రావాలని, శ్రద్ధగా చదువుకొని మంచి విద్యార్థులుగా ఎదగాలని మరియు గవర్నమెంటు స్కూల్ పిల్లలు ప్రైవేట్ స్కూల్ పిల్లలకు ధీటుగా రాణించాలని హితబోధచేసినారు. పట్టుదలతో చదివితే తప్పక విజయం సాధించాలని ఇప్పుడున్న పరిస్థితులలో చదివే సరైన ఆయుధమని ఆ ఆయుధంతో ఎంతటి అవరోధాలను ఎదిరించిన సూచించారు ఎస్ఎంఎస్ కంపెనీ ఈ స్కూల్ లోని బడి పిల్లలకు చదువు చెప్పడానికి ప్రత్యేకముగా సుజాత ( ఎంసీఏ ) ని నియమించారు.


# యువత పోరుబాటకు తరలి వెళ్లిన వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు



**చెన్నూరు మార్చి 12:–** గత ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఏవైతే ముఖ్యమంత్రి హామీ ఇచ్చారో వాటన్నింటినీ ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చాలని వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో చెన్నూరు మండలానికి చెందిన వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం నాయకులు భారీగా తరలి వచ్చినట్లు కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సి విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల ప్రచార కమిటీ అధ్యక్షులు దేవగుడి భాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ రాజ్ శాఖ అధ్యక్షుడు, జనార్దన్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పోచమ నరేన్ రామాంజనేయులు రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరుబాటకు వెళుతూ విద్యార్థి విభాగం నాయకులతో కలిసి వారు చెన్నూరులో విలేకరులతో మాట్లాడడం జరిగింది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలను చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు త్రైమాసిక ఫీజు రియంబర్మెంట్, అదేవిధంగా వసతివేన కింద ఇవ్వాల్సిన 4600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే నె నిరుద్యోగ యువతకు నెల నెల 3000 నిరుద్యోగ భృతి. కొత్త మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని విద్యార్థుల వారి తల్లిదండ్రులు నిరుద్యోగ యువతతో కలిసి కడప కలెక్టర్ కార్యాలయం నందు బుధవారం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ, వైఎస్ఆర్సిపి చంద్రబాబు పాలన పై నిరసనగలం వినిపించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో తన మాయ మాటలతో అటు ప్రజలను, ఇటు నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన, తో పాటు ,అమ్మ ఒడి, పథకాల ద్వారా పేద విద్యార్థులను ఆదుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలకు, కూటమి ప్రభుత్వానికి ఆకర్షితులై గత ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రం ఎట్లున్న తన తెలివితేటలతో, తన అనుభవంతో సంపదను సృష్టించి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పడం జరిగిందన్నారు. తీరా గద్దెనెక్కిన పిమ్మట రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ పరిస్థితి బాగాలేదని చెప్పడం దారుణమన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను ఆయన తుంగలో తొక్కడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ హామీలపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నిస్తా ప్రశ్నిస్తా ప్రభుత్వాన్ని నిలదీస్తా అనే పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు ఇచ్చిన హామీలపై ప్రశ్నించడం లేదని వారు కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక లెక్క, ప్రభుత్వంలో లేనప్పుడు మరో లెక్కన మాట్లాడడం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకే దక్కిందని ఊసరవెల్లి కంటే రంగులు మార్చడం వీరికే సాధ్యమని వారు తెలిపారు. ప్రతిపక్షం మేమే, అధికారపక్షం మేమే అన్నప్పుడు, ప్రజల పక్షం మేమేనని ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని వారు కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. కూటమి ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా, విద్యార్థి వ్యతిరేక పాలనపై ఉద్యమ బాట సాగిస్తామని ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వెళుతున్నట్లు వారు తెలియజేశారు. ఇందులో, మహేష్, విజయ్ భాస్కర్ రెడ్డి, పెద్ద ఎత్తున నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నట్లు వారు తెలిపారు .

# ఎస్.ఎస్.సి పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు

**● జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప మార్చి 12 :** ఈనెల 17వ తేదీ నుండి మార్చి 31 తేదీ వరకు జరుగనున్న పదవ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారుబుధవారం అమరావతి నుండి...పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, కలెక్టర్ కానవరెన్స్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... పదవ పరీక్షలకు సంబంధించి సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 619275 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 3450 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పరీక్షా కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. పరీక్షా ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్ లు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.పదవ పరీక్షల కోసం రాష్ట్ర స్థాయిలో 0866297454 నెం తో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర దివస్ ఏర్పాట్లపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.పీ 4 సర్వే ప్రోగ్రెస్ పై కలెక్టర్లకు అడిగి తెలుకున్నారు.సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... పదవ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు,ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్నెట్, జెరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు,ఇతర ఉన్నతాధికారులతో సహా ఏ ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలపై ప్రజాఅభిప్రాయాలను చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు ఇతర జిల్లా అధికారులతో కలిసి (ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం) పి4 పోస్టల్ విడుదల చేశారు. సిపిఓ అజరతయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్,జడ్పీ సీఈఓ ఓబులమ్మా, డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్,మెప్మా పిడి కిరణ్ కుమార్ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర అధికారులు, పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సాకే రమేష్ పుట్టినరోజు వేడుకలు

**బొమ్మనహాల్ మార్చి 12:–** బొమ్మనహాల్ మండల పరిధిలోని, అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో,రాష్ట్ర అధ్యక్షులు సాకే రమేష్ వారి, జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ యువసేన అధ్యక్షులు కేసి పవన్, మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ,అవసరాల నిమిత్తం వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని సేవా భావంతో,నిత్యం ప్రజా సేవలో పాల్గొనవలసిందిగా కోరుతూ ఆశీర్వదించడమైనది. అలాగే ఇక్కడికి వచ్చిన,వాల్మీకి సంఘం రాయదుర్గం అధ్యక్షుడు, దివాకర్,అంబేద్కర్ సేన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు,పాల్తూరు గోవింద్,జి.రాజశేఖర్,ఉమేష్, రామంజి,తిప్పయ్య, హరి,భరత్,తదితరులు,పాల్గొని,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి,కేక్ కట్ చేయడం అయినది,

# జనసేన ఆవిర్భావం జయప్రదం చేయండి

**- జనసేన నాయకులు రమణ, మాలె శివ**



**కడప మార్చి 12 :–** జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు రమణ మాలె శివా పిలుపునిచ్చారు. బుధవారం ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ హలో కడప.. చలో పిఠాపురం అనే నినాదంతో ఈ నెల 15న పిఠాపురంలో నిర్వహించే 12వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తరలిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే ప్రతి ఒక్కరికి సౌకర్యాలని ఉచితంగా కల్పిస్తామని చెప్పారు. జనసేన బలోపే దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిఠాపురానికి తరలివచ్చే వారు జనసేన నాయకులను సంప్రదించాలని పేర్కొన్నారు. చలో పిఠాపురం పోస్టర్ను ఆవిష్కరించారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సిరి సంజీవని మిల్లెట్స్‌లో మంచి ఆహారాలు: డాక్టర్ ఖాదర్ వలి

**పులివెందుల మార్చి 12:–**స్థానిక రాణి తోపులో ఉన్న సిరి సంజీవని మిల్లెట్స్ లో మంచి ఆహారాలు లభిస్తున్నాయని డాక్టర్ ఖాదర్ వలీ పేర్కొన్నారు బుధవారం ఉదయం ప్రొద్దుటూరు నుండి మైసూర్‌కు వెళుతుండగా, డాక్టర్ ఖాదర్ వలి పులివెందులలోని రాణి తోపులో ఉన్న సిరి సంజీవని ది మిల్లెట్స్ కేఫ్ రెస్టారెంట్‌లో అల్పాహారం తీసుకున్నారు ఇడ్లీ, వడ, కారం దోస మరియు పొంగల్ వంటకాలు ఆయన తిన్నారు. సిరి సంజీవని, ది మిల్లెట్స్ కేఫ్‌లోని టిఫిన్‌లు చాలా రుచికరంగా, సరసమైనవిగా ఉన్నాయని, వాటిని తిని తాను చాలా ఆనందించానని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి వాతావరణం నిజంగా బాగుందని కూడా ఆయన పేర్కొన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశానికి సద్వినియం చేసుకొని మీ ఆరోగ్యాలను కాపాడుకోవాలని డాక్టర్ ఖాదరవల్లి పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరి సంజీవని మిల్లెట్స్ వారు పాల్గొన్నారు



గురువారం,
13 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మోడీకి ప్రత్యామ్నాయం ఏదీ!!



దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# దండి మార్చ్‌కు 95 ఏళ్లు

## ● స్వాతంత్రోద్యమంలో కీలక పోరాటం

**గాంధీనగర్,మార్చి12:** సరిగ్గా 95 ఏళ్ల క్రితం, ఇదే రోజు అంటే, 1930, మార్చి 12వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి 390 కిలోమీటర్ల దూరంలోని దండికి యాత్రను ప్రారంభించారు. భారత్‌లో విస్తారంగా దొరికే ఉప్పుపై కూడా బ్రిటిష్ పాలకులు పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీజీ ఈ దండియాత్రను ప్రారంభించారు...గాంధీజీ వేషభాషలు చాలా మామూలుగా కనబడతాయి. ఇంగ్లండు చదువు గానీ, దక్షిణాఫ్రికా అనుభవం గానీ ఆయనకు ఉన్నట్టు మాటలు, దుస్తుల ద్వారా అంచనా వేయలేం. ఈ దండి సత్యాగ్రహం భావనలో రెండు అంశాలు మనం గమనించవచ్చు. ఒకటి ఉప్పు, రెండవది నడక. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఉప్పు అని గాంధీజీ దండి సత్యాగ్రహం గురించి వివరిస్తూ పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ వారు భారతీయుల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఉప్పు పన్ను 8.2 శాతం ఆక్రమించేది. నిజానికి సుదీర్ఘమైన సముద్రతీరంగల ఈ దేశంలో ఉప్పు వద్దన్నా లభిస్తుంది. మనకు సూర్యరశ్మి కూడా కొరత కాదు. అయితే బ్రిటీష్ వాళ్ళు తమకనుకూలం గా ఉప్పు తయారీని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ ఉప్పు పన్ను ధనికుల కన్నా పేదవారినే ఎక్కువ బాధించేది.ఈ ఉద్యమంతోనే భారతదేశానికి స్వాతంత్యం÷–ర ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది...అది అలా ఉంచి..దండి మార్చ్ ముందు.. ఆ తరువాత గాంధీ ఫోటోల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అదే ఊతకర్ర. గాంధీ 1930లో దండి మార్చ్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు చేతిలో ఊతకర్ర చేరింది. 1930, మార్చి 12న తన 60 ఏళ్ల వయసులో మహాత్మా గాంధీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం నుండి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి చారిత్రాత్మక యాత్రకు బయలుదేరారు. అప్పుడు గాంధీ సహచరుడు, స్నేహితుడు కాకా కలేల్కర్ మహాత్మునికి ఊతమిచ్చేందుకు ఒక కర్ర అవసరమని భావించారు. గాంధీ సాగించే అంత సుదీర్ఘ నడకలో ఆ కర్ర ఉపయోగకరంగా ఉండవచ్చనుకున్నారు.ఈ ఊతకర్రను తీసుకుని గాంధీ 24 రోజుల పాటు ప్రతిరోజూ పది మైళ్లు నడిచేవారు. ఈ నేపథ్యంలోనే ఆ ఊతకర్రకు అంత ప్రాధాన్యత ఏర్పడింది. కాగా గాంధీ తన జీవితంలో అనేక ఊతకర్రలను ఉపయోగించారుఈ ప్రత్యేకమైన వెదురు కర్ణాటక తీర ప్రాంతంలోని మల్నాడులో మాత్రమే పెరుగుతుంది. 1948 జనవరి 30వ తేదీ వరకు అంటే గాంధీ హత్యకు గురయ్యే వరకు ఈ ఊతకర్ర గాంధీ దగ్గరే ఉంది

# పర్యావరణంపై ప్రజాచైతన్యం



ప్రజలలో పర్యావరణం పట్ల పెరుగుతున్న స్పృహను ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ప్రతిబింబిస్తున్నాయి. అధికారం లో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారని పోల్‌స్టర్లు ప్రజలను అడిగినప్పుడు ఢిల్లీ గుండా వెళ్ళే 22 కి.మీ. పొడవునా యమునా నదిలో కాలుష్యం ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. ఆ తర్వాత విషపూరిత వాయు కాలుష్యం, ఢిల్లీలో పేరుకుపోయిన చెత్తలను ప్రధాన సమస్యలుగా ప్రజలు ప్రస్తావించారు. ఇప్పటివరకు, పర్యావరణ సమస్యలు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో మాత్రమే కనిపిస్తూ వచ్చాయి. కానీ బహుశా దేశంలో మొదటి సారిగా ఢిల్లీ ఎన్నికల్లో ఆయా సమస్యలపై ప్రజలు గళం విప్పారు. ఈ ప్రజా చైతన్యం దేశ పర్యావరణ వ్యవస్థలో తగు మార్పుకు దారితీస్తుందని ఆశిద్దాం. అయితే, మన ప్రభుత్వాలు, రాజకీయ నేతలు పర్యావరణ సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పలేం. అయినా ఈ సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రతరం ఎందుకు అవుతున్నాయో గమనించని పక్షంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం ఉండదు.ఉదాహరణకు ఢిల్లీ యమునా కాలుష్యాన్ని తీసుకోండి. ఇప్పుడు ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన గురించి దృష్టి సారిస్తున్న సమయంలో ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యమునా నదిని శుభ్రపరచడం గురించి తీవ్రంగా ఆలోచించలేదని చెప్పలేం. మురుగునీటి కాలువగా మారిన నదిని శుభ్రం చేయాలనే ఉద్దేశం అన్ని ప్రభుత్వాలు వ్యక్తం చేశాయి. పైగా, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చు చేశాయి. అధికారిక అంచనా ప్రకారం, 2017 నుండి 2021 మధ్య నాలుగు సంవత్సరాలలో రూ. 6,500 కోట్లు ఖర్చు చేశారు. ఇది చాలా పెద్ద మొత్తం. కాబట్టి, పర్యావరణం ప్రభుత్వ నిబద్ధత లేదా నిధుల గురించిన సమస్య కాదని గ్రహించాలి. పైగా, నదిని శుభ్రం చేయడానికి ఒక ప్రణాళిక ఉంది. ఇది ఢిల్లీ గురించి కాబట్టి, సుప్రీం కోర్టు నుండి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వరకు దాదాపు ప్రతి కోర్టులో ఈ కార్యాచరణ ప్రణాళికను సమీక్షించడానికి క్రియాశీల కేసులు ఉన్నా యి. ప్రతి నెలా, రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను శ్రద్ధగా తయారు చేసి కోర్టులలో దాఖలు చేస్తున్నది. కాబట్టి కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత ప్రభుత్వం ఏమీ చేయలేదని లేదా ఎవరూ పట్టించుకోలేదని భావించకూడదు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రదర్శించిన వాక్చాతుర్యం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన, కీలకమైన పరిగణించదగిన చర్యలకు పనికిరాదని గ్రహించాలి. నిధులు, ఆసక్తి, కార్యాచరణ ప్రణాళిక ఉన్నప్పటికీ, నది స్థితిలో స్పష్టంగా ఎందుకు మార్పు రావడం లేదో గ్రహించాలి.ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ దాఖలు చేసిన నెలవారీ నివేదికల ప్రకారం, చాలా నెలల్లో, నది నీటి నాణ్యత, పల్లా వద్ద నగరంలోకి ప్రవేశించేటప్పుడు లేదా వజీరాబాద్ వద్ద నీటిని తీసుకునే ప్రదేశం నుండి చాలా బాగుంటుంది. కానీ ఢిల్లీ గుండా దాని 22 కి.మీ ప్రయాణంలో కొన్ని కిలోమీటర్లలోనే అది చనిపోతుంది. వాస్తవం ఏమిటంటే, అది ప్రభావవంతంగా ఉండేలా కార్యాచరణ ప్రణాళికను తిరిగి రూపొందించాల్సిన అవసరం ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) డైరెక్టర్ జనరల్ సునీతా నరైన్ ఇటీవల పర్యావరణం, అభివృద్ధి అంశాలపై రాసే భారతదేశానికి చెందిన జర్నలిస్టుల వార్షిక సమావేశం అనిల్ అగర్వాల్ డైలాగ్ 2025లో మాట్లాడుతూ, మన దేశంలో పర్యావరణ నిర్వహణ ఖరీదైనది, సమ్మిళితం కానిదని విచారం వ్యక్తం చేశారు. మనం 2025లో ముందుకు సాగుతున్న కొద్దీ మంచి, చెడు వార్తలు ఉన్నాయి.శుభవార్త ఏమిటంటే పర్యావరణ స్పృహ పెరిగింది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన యమునా, వీధుల్లో చెత్త వంటి అంశాలపై ఓటర్లు ఆందోళన చెందుతున్న సమస్యలని వెల్లడైంది. ప్రభుత్వాలు పర్యావరణం కోసం కార్యక్రమాలను ప్రకటించాల్సి వచ్చింది అని ఆమె చెప్పారు. మరోవ ఒక, రైతులు తమ నేల, నీటి గురించి శ్రద్ధ వహించడంబీ పరిశ్రమలకు ఎటువంటి సంఘర్షణలు లేకుండా వనరుల భద్రత అవసరమని గుర్తించడం జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# సన్నాల సాగుపై రైతుల ఆసక్తి

## ● ధాన్యం ధరల పెరుగుదలతో మారుతున్న రైతు





**నిజామాబాద్,మార్చి12:** జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. సన్నరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడంతో ఇప్పుడు రైతులు వాటిని పండిస్తున్నారు. ప్రజలు కూడా ఇప్పుడు సన్నరకాలకు అలవాటు పడ్డారు. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడ నున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బల్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుం టున్నారు. వరికోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్‌ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది. గత సంవత్సరంకంటే లక్ష ఎకరాల వరకు వరి తగ్గుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. వేసినా.. పంటల సాగు తగ్గలేదు. జిల్లాలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టుతో పాటు గుత్ప, అలీసాగర్, లక్ష్మి కాల్వల కింద వరి ఎక్కువగా సాగు చేశారు. వీటితో పాటు రామడుగు రిజర్వాయర్ కింద వరి వేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల ఆయకట్టులేని ప్రాంతాల్లో బోర్ల కింద వరిసాగు కొనసాగించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకున్నా ధాన్యాన్ని అమ్ముకునేవిధంగా ఎక్కువ మొత్తంలో సన్న రకాలను వేశారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 13 మార్చి 2025




# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్

**• నో చెప్పిన కేఎల్ రాహుల్**

ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2020-21లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢిల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢిల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6 లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ఆ అవకాశం ఇస్తుందేమో చూడాలి.

# ఓపెనర్‌గా ఆడే ఛాన్స్ ఇవ్వండి

**• స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కీలక వ్యాఖ్యలు**

గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోన్న టీమ్‌ఇండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి తన కామెంట్స్?తో నెట్టింట వైరలయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగుతున్న ఈ స్టార్, రీసెంట్?గా తన టీమ్?తో కలిసి ప్రాక్టీస్‌ను మొదలుపెట్టాడు. అంతకుముందు ఐపీఎల్‌లో రూ.18 కోట్లు వెచ్చించి చాహల్‌ను పంజాబ్ దక్కించుకుంది. అయితే, ఇప్పుడీ కొత్త సీజన్‌లో నయా అవతార్?లో మెరిసేందుకు సిద్ధమంటూ చాహల్ ఓ వీడియోలో సందడి చేశాడు. ప్రస్తుతం ఆ గ్లింప్స్ క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. పంజాబ్ టీమ్? హెడ్? కోచ్? రికీ పాంటింగ్‌కు చాహల్ ఓ ఆఫర్ ఇచ్చాడు. ఒకవేళ టీమ్?కు ఓపెనర్ అవసరం ఉంటే తనను పరిగణనలోకి తీసుకోవాలంటూ ఓ వీడియో మెసేజ్ పంపాడు.'రికీ ఓపెనింగ్ స్లాట్ ఏమైనా ఖాళీగా ఉందా?' అంటూ ఫన్నీ కామెంట్స్ కూడా చేశాడు. అయితే ప్రాక్టీస్ చేసేందుకు వెళ్తున్న సమయంలో రికీని బ్యాటింగ్ ఆర్డర్ గురించి అడగటం కూడా ఆ వీడియోలో ఉంది. దానికి తగ్గట్లుగా రికీ కూడా తన బ్యాటింగ్? స్కిల్స్?ను చూపిస్తూ సందడి చేశాడు. తన ఫన్నీ సైడ్?తో టీమ్? మెంబర్స్?ను నవ్వించాడు.ఇదిలా ఉండగా, చెందిన ముగ్గురు టాప్ ప్లేయర్లను ఎలాగైనా పంజాబ్ టీమ్?లోకి తీసుకోవాలని అనుకున్నట్లు గతంలో రికీ పాంటింగ్ వెల్లడించాడు. అందులో చాహల్ కూడా ఉన్నట్లు ఆయన వెల్లడించాడు. మెగా ఆక్షన్?లో నేను టీమ్‌ఇండియాకు చెందిన ముగ్గురు ప్లేయర్లను దక్కించుకోవాలని బలంగా అనుకుంటున్నాను. అందులో నాలుగేళ్లుగా టీమ్?తో ఉంటోన్న అర్షదీప్ సింగ్‌ను కూడా తీసుకోవాలని భావించాను. అయితే ఓ కెప్టెన్‌గా గతంలోనే నేను పనిచేసిన శ్రేయస్ అయ్యర్ కోసం చివరి వరకూ ప్రయత్నించి దక్కించుకున్నాం. ఇక నా లిస్ట్?లో ఉన్న మూడో ప్లేయర్? చాహల్. తప్పకుండా ఈ ముగ్గురితో జట్టు బ్యాలెన్స్?డ్?గా ఉంటుందని అనుకుంటున్నా" అని రికీ తెలిపాడు.పంజాబ్ కింగ్స్ తుది జట్టు :శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), విష్ణు వినోద్, జాస్ ఇన్‌గ్లిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, హరనూర్ పన్ను, పాయల్ అవినాష్, ప్రభుసిమ్రాన్ సింగ్, శశాంక్ సింగ్, మార్కస్ స్టాయినీస్, నేహాల్ వధేరా, మార్కో యాన్సన్, హర్‌ప్రీత్ బ్రార్, ప్రియాన్ష్ ఆర్య, అజ్మతుల్లా ఓమర్జాయ్, యశ్ ఠాకూర్, ముషీర్ ఖాన్, ఆరోన్ హార్డీ, జేవియర్, సూర్యాన్ష్ షెడ్జే, అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, వ్యాషక్ విజయ కుమార్, లోకీ ఫెర్గ్యూసన్, కల్దీప్ సెన్, ప్రవీణ్ దుబే.



# ఆడవారిని నిందించడం ఫ్యాషన్ అయింది

**• ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్**

టీమ్ ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడిపోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో తరచూ వీరు వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల వీరికి విడాకులు మంజూరైనట్టు వార్తలు వచ్చాయి. కానీ అవి నిజం కాదని.. విడాకుల వ్యవహారం ఇంకా కోర్టు పరిధిలోనే ఉందని ధనశ్రీ వర్మ లాయర్ వివరణ ఇవ్వడంతో ఆ వార్తలకు బ్రేక్ పడింది. ఇక ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను చాహల్ ఓ అమ్మాయితో కలిసి వీక్షించడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఒకవైపు దేశమంతా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన సంబరాల్లో ఉంటే.. మరోవైపు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ గురించి కూడా అంతే చర్చ నడుస్తోంది. దీనికి కారణం చాహల్ సోషల్ మీడియా స్టార్, రేడియో జాకీ మహవష్‌తో జంటగా కనిపించాడు. దీంతో చాహల్-వర్మ విడిపోవడానికి ఈ అమ్మాయే కారణం అని రూమర్లు మొదలయ్యాయి. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమె ఇలా స్పందించారంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ధనశ్రీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. చాహల్, ధనశ్రీ 2020లో వివాహం చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు ధనశ్రీ.. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరించేవారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సోషల్ మీడియాలో వీరిద్దరూ ఒకరిని ఒకరు అన్‌ఫాలో చేసుకోవడం. ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పేరును తీసేయడంతో వీరు విడాకులు తీసుకోబోతున్నారంటూ రూమర్స్ వ్యాపించాయి. అంతేకాదు ధనశ్రీ, చాహల్ జంట ఇటీవల కోర్టుకు హాజరైనట్టు కథనాలు వచ్చాయి. వీరిద్దరికి 45 నిమిషాలు పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జి విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారని.. పరస్పర అంగీకారంతో జడ్జి విడాకులకు ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ధనశ్రీ భరణంగా రూ.60 కోట్లు డిమాండ్ చేసినట్టు వార్తలు వినిపించాయి. ఈ వార్తలపై స్పందించిన ధనశ్రీ లాయర్.. న్యాయపరమైన ప్రక్రియపై అప్పుడే మాట్లాడడం సరికాదని.. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందన్నారు. కథనాలు రాసేముందు వాస్తవాలు తెలుసుకోవాలని.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకూడదని అన్నారు.






# ఐపీఎల్ ముగిసిన తరువాత టీమ్ ఇండియా బిజీ

**• దాదాపు నెలన్నర రోజులు ఇంగ్లండ్‌లో బిజీ**

**• ఇంగ్లండ్ లో టీమ్ ఇండియా పర్యటన ఖరారు**

**• జూన్ 20 నుంచి 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ మొదలు**

ఐపీఎల్ 2025 మే 25న ముగిసిన తరువాత జూన్ నెల మూడో వారం నుంచి టీమ్ ఇండియా బిజీ కానుంది. టీమ్ ఇండియా ఇంగ్లండ్ పర్యటన ఖరారైంది. ఇండియా - ఇంగ్లండ్ జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జూన్ 20 నుంచి ఆగస్టు 4 వరకు జరుగుతుంది. అంటే దాదాపు నెలన్నర రోజులు ఇంగ్లండ్‌లో బిజీగా గడపనుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుంచి 24 వరకు హెడింగ్లీలో జరగనుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ జూలై 2 నుంచి 6 వరు బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో, మూడవ టెస్ట్ జూలై 10 నుంచి 14 వరకు లండన్ లార్డ్స్ మైదానంలో జరగనున్నాయి. ఇక నాలుగవ టెస్ట్ జూలై 23 నుంచి 27 వరకు మాంచెస్టర్‌లో, చివరి టెస్ట్ మ్యాచ్ జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరగనుంది. ఇక ఆ తరువాత అంటే ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు పూర్తిగా విశ్రాంతిలో ఉంటుంది. ఎలాంటి, ఏ విధమైన సిరీస్ ఉండదు. కాగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో లీగ్ దశ నుంచి నాకౌట్ వరకూ ఒక్క ఓటమి లేకుండా గెలుస్తూ చివరికి ట్రోఫీ సాధించింది టీమ్ ఇండియా. ప్రపంచవ్యాప్తంగా రోహిత్ సేనపై ప్రశంసలు కురుస్తున్నాయి. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లు ఫుల్ ఫామ్‌లో ఉండటంతో భారత జట్టుపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి.దుబాయ్ పాకిస్తాన్ వేదికలపై 19 రోజుల పాటు జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసింది. ఇండియా విజేతగా నిలిచింది. విజేతగా స్వదేశానికి తిరిగొచ్చిన ఆటగాళ్లకు వివిధ విమానాశ్రయాల్లో భారీగా స్వాగతం లభించింది. ఇప్పుడు టీమ్ ఇండియా నెక్స్ట్ టార్గెట్ ఏంటి, ఏ సిరీస్ ఆడనుంది, ఎప్పుడు ఉంటుందని అభిమానులు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి వచ్చే 4 నెలల పాటు టీమ్ ఇండియా జట్టుగా ఎలాంటి సిరీస్ ఆడటం లేదు. పూర్తిగా విశ్రాంతి మోడ్‌లో ఉంటుంది. కానీ ఎవరికి వారు వ్యక్తిగతంగా మాత్రం మరో రెండు నెలలు పూర్తిగా బిజీ కానున్నారు. మరి కొద్ది రోజుల్లో ఐపీఎల్ 2025 సీజన్ 18 ప్రారంభం కానుంది. మార్చ్ 22 నుంచి మే 5 వరకు జరగనున్న ఐపీఎల్ 2025లో టీమ్ ఇండియాలోని దాదాపు అందరు ఆటగాళ్లు పది ఫ్రాంచైజీల్లో ఉన్నవాళ్లే. అంటే టీమ్ ఇండియా ఆటగాళ్లకు మార్చ్ 22 వరకే విశ్రాంతి తీసుకోడానికి అవకాశం ఉంది. ఆ తరువాత రెండు నెలలు హెక్టిక్ షెడ్యూల్. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్‌తో ఐపీఎల్ ముగియనుంది. ఐపీఎల్ మొదటి మ్యాచ్ గత సీజన్ విజేత కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య మార్చ్ 22వ తేదీన బెంగళూరులో జరగనుంది.

# సన్ రైజర్స్ అభిమానులకు బిగ్ సర్ప్రైజ్

**- సన్ రైజర్స్ కొత్త జెర్సీ విడుదల**

ఐపీఎల్ జోష్ మరికొన్ని రోజుల్లోనే మొదలవబోతోంది. టోర్నీలోని ఫ్రాంచైజీల సందడి మాములుగా లేదు. హైదరాబ్దా కు చెందిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తాజాగా అభిమానులకు బిగ్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఈ సీజన్ కు గాను తమ జట్టు సభ్యులు ధరించే జెర్సీ ఫొటోలని తాజాగా విడుదల చేసింది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఇందుకు సంబంధించిన పోస్టును రిలీజ్ చేశారు. ఈ వీడియో క్షణాల్లో వైరలైంది. కుర్రాళ్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ నూతన జెర్సీలను ధరించి, తగ్గేదేలే అన్నట్లుగా ఫోజు పెట్టారు. ఇక ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో సోషల్ మీడియాను ఆరెంజ్ ఆర్మీ సభ్యులు షేక్ చేస్తున్నారు. దాదాపుగా గతేడాది ధరించిన జెర్సీలానే ఉంది. ఇక గతేడాది ధనాధన్ ఆటతీరుతో మైమరిపించిన సన్ రైజర్స్.. ఈ ఏడాది తన జట్టును మరింత పటిష్టం చేసుకుంది. కోర్ టీమ్ లోని చాలామంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్న సన్.. ఈ ఏడాది ఇషాన్, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆడమ్ జంపాలాంటి ప్లేయర్లను జట్టులోకి తీసుకుంది. దీంతో టీమ్ మరింత బలోపేతమైనట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతేడాది ఫటాఫట్ ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు సన్ బ్యాటర్లు. ముఖ్యంగా ఆరంభంలోనే ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ.. ప్రతి బంతిని బౌండరీకి తరలించాలని ఆడుతూ, ముచ్చెటమలు పట్టించారు. హెన్రీచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డి కూడా ధనాధన్ ఆటతీరుతో ఎంతో మంది బౌలర్లకు నిద్ర లేని రాత్రుళ్లను మిగిల్చాడు. ఈ ఏడాది ఇషాన్, అభినవ్ మనోహర్ లాంటి హిట్టర్లతో బలం మరింత పెరిగింది. ఇక బౌలింగ్ లో షమీ, హర్షల్, జంపా, కెప్టెన్ పాట్ కమిన్స్ రాకతో మరింత స్ట్రాంగ్ గా మారింది. ఈనెల 23ను హైదరాబాద్ లోని ఉప్పల్ మైదానం వేదికగా తమ తొలి మ్యాచ్ ను ఆడనుంది. మ.3.30 గంటలకు మాజీ చాంపియన్ రాజస్థాన్ రాయల్స్ తో తలపడనుంది. 2016 టైటిల్ గెలిచిన్ సన్.. 2018, 2024లో రన్నరప్ గా నిలిచింది. దీంతో ఈసారి మరో టైటిల్ నెగ్గాలని భావిస్తోంది.






# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

**• కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ**

బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.

# నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

**- పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామీర్జా**



కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మీర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించినప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామీర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మీర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మీర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.

# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు






తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం.ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. ' ÷ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్ట్రటరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు తమ సినిమా కోసం ఇక్కడికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.




# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్

హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓటీటీలోకి ముఫాసా: ది లయన్ కింగ్'

హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివిరిక అండ: కిరణ్ అబ్బవరం హామీ



యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656